


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శుక్రవారం 18 జూలై 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 10


## ఖాజీపేటలో వైకాపా...

# గాడిన పడేనా



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండలం ఒకప్పుడు డీఎల్ అడ్డా... ఏ ఎన్నికల్లో అయినా మైదుకూరు నియోజకవర్గ గెలుపు ఓటములన్ని నిర్ణయించే కీలక మండలంగా ఖాజీపేట పేరొందింది. మాజీ మంత్రి వర్యులు డీఎల్ రవీంద్రారెడ్డి సొంతమండలం అయిన ఖాజీపేట ఆది నుండి డీఎల్‌కి అనుకూలంగా కాంగ్రెస్ కి మెజారిటీ అందిస్తుంది. అప్పట్లో డీఎల్ దాయదులైన దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి , దుగ్గిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ( వాసు ) లు మండలంలో, నియోజకవర్గంలో అంతా తామే అయి అన్ని విషయాలు చూసుకుంటూ డీఎల్ విజయాల్లో కీలక పాత్ర పోషించారు . వైఎస్ మరణానంతరం జగన్ స్థాపించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపుకి డిఎల్ దాయాదులతో సహాకాంగ్రెస్ క్యాడర్ మొత్తం మారింది . తర్వాత నుండీ ఏ ఎన్నికల్లో అయినా ఖాజీపేట మండలంలో వైకాపాదే పూర్తి ఆధిపత్యం కనపరుస్తూ వస్తోంది . కానీ 2019 ఎన్నికల తర్వాత వైకాపా క్యాడర్‌లో పూర్తి నిస్తేజం అమరుకుంది అందునా డిఎల్ దాయాది దుగ్గిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (వాసు) మరణానంతరం వైకాపా ఒక ప్రధాన స్తంభాన్ని కోల్పోయినట్లయింది. పార్టీ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డికి రాష్ట్ర ఏపీఐఐసీ డైరెక్టర్ పదవిని ఇచ్చి గౌరవించింది. మండల పార్టీ బాధ్యతలు తీసుకున్న గంగాధర్ రెడ్డి తనదైన శైలిలో డిఎల్ వ్యూహాలకు ప్రతి వ్యూహాలు పన్నుతూ గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ...మిగతా 2పేజీలో

## తప్పు చేయని వారిని

# రక్షించే బాధ్యత నాది

**పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి)**



**వేంపల్లె మేజర్‌న్యూస్:** మైనర్ బాలిక అదృశ్యంపై తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్న సమయంలో పోలీస్ స్టేషన్ పై రాళ్లతో కిటికీ అద్దాలు, ఫర్నిచర్ ధ్వంసం చేసిన వారిని పోలీసులు గుర్తించి వారిపై మాత్రమే కేసులు నమోదు చేస్తారని, అమాయకులపై ఎటువంటి చర్యలు ఉండవని, తప్పు చేయని వారిని రక్షించే బాధ్యత నాది అని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) అన్నారు. గురువారం స్థానిక రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 7న చింతలమడుగుపల్లి గ్రామంలోని ఫక్కీర్ పల్లికి చెందిన మైనర్ బాలిక సుమయ్యా అదృశ్యమైన విషయంపై తలిదండ్రులు వేంపల్లె పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారన్నారు. అయితే ఆ బాలికను చంపి ఉంటారని కొందరు వదంతులు, పుకార్లు ..మిగతా 2పేజీలో



## వైష్ణవీ హత్యపై వీడని

# సస్పెన్స్

- ఇంకా కొలిక్కిరాని ఇంటర్ విద్యార్థినీ వైష్ణవీ హత్యకేసు
- రెండు రోజుల క్రితమే ఆధారాలు లభించాయని చెప్పిన కర్నూలు డీఐజీ కోయప్రవీణ
- అయినా వెల్లడించకుండా మల్లగుల్లాలు పడుతున్న పోలీసులు
- అనుమానితులందరినీ మళ్లీ విచారిస్తున్న అధికారులు?
- నాలుగు రోజులుగా జమ్మలమడుగులోనే ఎస్పీ అశోక్‌కుమార్ మకాం
- సాంకేతిక ఆధారాలతో మరింత లోతైన విచారణ
- వెలుగుచూశాయంటున్న సంచలన విషయాలన్ని తెరమరుగేనా?

గండికోటలో ఇంటర్ విద్యార్థిని వైష్ణవి హత్య కేసు పలు మలుపులు తిరుగుతోంది. పోలీసులు ఈ కేసులో నిందితులు ఎవరనే దానిపై ఒక స్పష్టతకు రాలేకున్నారు. మూడు రోజులుగా పలు కోణాల్లో లోతైన విచారణ సాగిస్తున్నారు. రెండవ సారి ఘటనాస్థలాన్ని పరిశీలించడంతో పాటు సాంకేతికపరమైన ఆధారాల కోసం ఆరా తీస్తున్నారు. ఏ ఒక్కటి మిస్‌కాకుడదనే భావనతో పోలీసులు మళ్లీ మొదటి నుంచి అనుమానితులందరినీ ప్రశ్నిస్తున్నారు. ఘటన జరిగి నాలుగు మిగతా 2పేజీలో

### పోలీస్ అధికారులపై రాజకీయ ఒత్తిడులు..?

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

ఈనెల 14న గండికోటలో ఇంటర్ విద్యార్థిని వైష్ణవీ హత్య సంచలనంగా మారింది. ఈ కేసు ఇంకా ఒక కొలిక్కిరాలేదు. సంచలన విషయాలతో పలు మలుపులు తిరుగుతోంది. అసలు నిందితులు ఎవరనేది గుర్తించేందుకు పోలీసులు మల్లగుల్లాలు పడుతున్నారు. సరైన ఆధారాలు లభించకపోవడంతో గురువారం మళ్లీ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. నాలుగు రోజుల నుంచి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జమ్మలమడుగులోనే మకాం వేశారు. అనుమానితులందరినీ ప్రొద్దుటూరుకు తరలించి మరోసారి ప్రశ్నిస్తున్నారు. సాంకేతికపరమైన ఆధారాల కోసం ఆరా తీస్తున్నారు. గండికోట ప్రాంతంలో సీసీటీవీ దృశ్యాలను సాంకేతిక బృందం క్షుణ్ణంగా అధ్యయనం చేస్తోంది. బుధవారం కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఆధారం లభించిందని చెప్పినా.. వాటి నిర్ధారణ కోసం పోలీసులు తంటాలు పడుతున్నారు. మొదట అనుమానించిన లోకేశ్ అనే యువకుడిని పోలీసులు తిరిగి ప్రశ్నిస్తున్నారు. గండికోటలో ప్రైవేటు గదులు అద్దెకిస్తున్న యజమానుల గురించి ఆరా తీస్తున్నారు. అయితే ఈ వ్యవహారంలో సంచలన వాస్తవాలు వెల్లడికావడంతో పోలీసులపై రాజకీయ ఒత్తిడులు ప్రారంభమైనట్లు ఊహాగానాలు సాగుతున్నాయి. దీంతో అసలు నిందితులను ప్రవేశపెట్టడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## ప్రభుత్వ సేవలపై ప్రజల్లో..

# సంతృప్తి పెరగాలి

- ఇన్చార్జి కలెక్టర్ అదితి సింగ్
- ప్రభుత్వ పథకాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కావేటి విజయానంద్ సమీక్ష

కడప ప్రతినిధి-మేజర్ న్యూస్

ప్రభుత్వ సేవలపై ప్రజా స్పందనల సంతృప్తి స్థాయిని ..మిగతా 2పేజీలో




## ప్రజల ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే

# చంద్రన్న లక్ష్యం

- ప్రజల ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే చంద్రన్న లక్ష్యం
- ప్రతి ఇంటికి సంక్షేమం అందాలి - మీ దగ్గరికి నేనే వచ్చా
- ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..



# తప్పు చేయని వారిని రక్షించే బాధ్యత నాది

- **ఊరు విడిచి వెళ్లిన వారంతా రండి... ఎవరు భయపడాల్సిన పనిలేదు**
- **ఎవరైతే ఆందోళన చేశారో! వారిపై మాత్రమే కేసులు**
- **మాజీ సిఎం ముస్లిం మైనార్టీల మనోభావాలు దెబ్బతినే విధంగా చిత్రికరించాలని చూశారు..!**

(మొదటి పేజీ తరువాయి)

సృష్టించారన్నారు. ఆ రోజు మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందులకు వచ్చారని, దీన్ని అదనుగా కొంతమంది రాజకీయం చేయాలని బాలిక బంధువులను వెనకేసుకుని పోలిస్ స్టేషన్‌పై దాడికి పాల్పడినట్లు ఆరోపించారు. రాళ్ల దాడితో స్టేషన్ కిటికీ అద్దాలు, ఫర్నీచర్ ను ధ్వంసం చేశారన్నారు. ఈ ఘటనలో పోలిసులు కేసులు నమోదు చేశారని, ఆ గ్రామానికి చెందిన వారు భయపడి ఊరు వదిలి వెళ్లారని, భయపడకుండా అందరూ తిరిగి తమ గ్రామానికి చేరుకోవాలన్నారు. ఆ ఘటనలో ఎవరైతే ఆందోళన చేశారో! వారిపై మాత్రమే కేసులు ఉంటాయని, ఎవరు భయపడాల్సిన పని లేదన్నారు. ప్రజాప్రతినిధులైన ఇద్దరు జడ్పీటీసీ లు అక్కడికి ఎందుకు వచ్చారని? ప్రశ్నించారు. ఆ పెద్ద మనుషుల సమక్షంలోనే దాడి జరిగిందన్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీల మనోభావాలు దెబ్బతినే విధంగా చిత్రికరించాలని చూసారని ఆరోపించారు. రాజకీయాలకు అతీతంగా పోలిస్ స్టేషన్ పై దాడి చేసిన వారిపై కేసులు పెడుతున్నారని, తప్పు చేసిన వారిపై తప్ప మిగిలిన వారిపై కేసులు ఉండవన్నారు. పార్టీలకు అతీతంగా తప్పు చేయని ఏ ఒక్క ముస్లిం మైనార్టీ పైన కేసులు లేకుండా చూస్తామన్నారు. అంతేకాకుండా అదృశ్యమైన మైనర్ బాలిక దొరికిన తరువాత కడప రిమ్స్ లో చికిత్స పొందుతూ ఉండగా.. పరామర్శించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, ప్రభుత్వ ఖాజీలు తాహిరుల్లా ఖాద్రీ, సిరాజుద్దీన్ బుఖారీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలపై ప్రజల్లో.. సంతృప్తి పెరగాలి

(మొదటి పేజీ తరువాయి)

పెంపొందించే విధంగా పురోగతి సాధించాలని ఇన్చార్జి కలెక్టర్ మరియు జెసి అదితి సింగ్ అన్ని శాఖల జిల్లా అధికారులకు సూచించారు. గురువారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో.. పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కాలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి ఇన్చార్జి కలెక్టర్ మరియు జెసి అదితి సింగ్ అదితిసింగ్ హాజయ్యారు. వీసీ ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీరో పావర్టీ, పీ4 పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు,గ్రామ సభలు,జనాభా నిర్వహణ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలన్నారు. సర్క్యులర్ ఎకానమీ క్లస్టర్స్ కార్యక్రమంలో జాప్యం లేకుండా పనులని పూర్తి చేయాలన్నారు.నియోజకవర్గాల వారిగా ఎం ఎస్ ఎం ఈ పార్కుల స్థల పరిశీలన, స్టోన్ ఫౌండేషన్ వంటి తదితర అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ సర్వీసులు,చెత్త సేకరణ, ఆర్టీసి సర్వీసులు, రేషన్ పంపిణీ, దీపం 2.0 వంటి ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ పథకాలు సేవలపై ఐవిఆర్ఎస్, ద్వారా ప్రజల నుంచి సేకరిస్తున్న ప్రజాస్పందనపై ఆయా జిల్లాల వారిగా సమీక్షలు చేసి పాజిటివ్ పర్సెప్షన్ పెంచాలన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకంలో పెండింగ్ లేకుండా చూడాలన్నారు. స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చడానికి ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రతి నెల మూడో శనివారం నో ప్లాస్టిక్ క్యాంపెయిన్ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. వీసి అనంతరం ఇన్చార్జి కలెక్టర్, జెసి అదితి సింగ్ మాట్లాడుతూ...జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు.ప్రభుత్వ పథకాలు సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బద్వేల్ నియోజకవర్గం లో ఎంఎస్ఎం ఈ ని పార్కు స్టోన్ ఫౌండేషన్ పనులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తున్న జీరో పావర్టీ, పీ4 పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు గ్రామ సభలు,జనాభా నిర్వహణ వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు.జిల్లాలో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకంలో భాగంగా జిల్లాలో మిగిలిన వున్న గ్రామాలను కవర్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీవో హాజరతయ్య, పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి,ఆర్టీసీ ఆర్ పీ. గోపాల్ రెడ్డి,జెడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రమణ్యం,సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి,జిల్లా రిజిస్ట్రార్ పివిఎన్ బాబు,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తొలగని సస్పెన్షన్!

(మొదటి పేజీ తరువాయి)

రోజులైనా కేసుపై ఒక నిర్ధారణకు రాలేదు. వాస్తవానికి హత్య చేసిన వ్యక్తులు ఎవరనే దానిపై కీలక ఆధారాలు లభ్యమయ్యాయని కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ రెండు రోజుల క్రితమే చెప్పారు. అమ్మాయి హత్యలో ఆమె ప్రియుడిగా భావిస్తున్న లోకేష్ పాత్ర లేదని, విద్యార్థినిపై ఎలాంటి లైంగిక దాడి జరగలేదని వెల్లడించారు. అయితే వైష్ణవిది హత్య? లేక పరువు హత్యా? అనేకోణంలో ఊహాగానాలు సాగుతున్నాయి. దీంతో పోలీసులు లోతుగా అధ్యయనం చేస్తున్నారు. సంచలన విషయాలు వెల్లడయ్యాయి. పలు కీలక ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు లోకేశ్ అనే యువకుడిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ అదుపులోకి తీసుకొని విచారించిన పోలీసులు హత్య కేసులో అతని ప్రమేయం లేదని నిర్ధరణకు వచ్చారు. సోమవారం గండికోటకు అమ్మాయిని బైక్‌పై తీసుకెళ్లిన లోకేశ్ ఉదయం 8:30 గంటలకు టోల్‌గేట్ వద్ద లోపలికి వెళున్నట్లు సీసీటీవీ దృశ్యాల్లో కనిపించింది. అయితే ఉదయం 10:30 గంటలకే లోకేశ్ ఒంటరిగా తిరిగి వెళ్లిపోవడమూ స్పష్టంగా కనిపించింది. అమ్మాయిని అక్కడే వదిలేసి లోకేశ్ ఇంటికి వచ్చేశాడని పోలీసులు తెలిపారు. అదే సమయానికి అమ్మాయి కుటుంబ సభ్యులు అమ్మాయిని వెతుక్కుంటూ గండికోట ప్రాంతానికి వచ్చారు. మధ్యాహ్నం 12:30 గంటల వరకు గండికోట ప్రాంతంలోనే తిరిగిన ఆ విద్యార్థిని ఆ తర్వాత కనిపించలేదు. గండికోటలోని రంగనాయక స్వామి ఆలయం వెనుకవైపు కొండగుట్టల్లో ముళ్లకంపల మధ్య ఎవరు హత్య చేశారనే దానిపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. అయితే గురువారం మరోసారి లోకేష్‌ను పోలీసులు విచారించినట్లు సమాచారం.

**ఛాతీ, పొట్టపై బలమైన దాడి..**

గండికోటకు వచ్చిన కొంతమంది పర్యాటకుల మొబైల్ ఫోన్లు, టవర్ లోకేషన్లు, అనుమానితుల కాల్ డేటాను పోలీసులు పరిశీలించారు. సీసీటీవీ ఫుటేజీ, పోస్టుమార్టం నివేదిక ఆధారంగా కొందరు అనుమానితులను అదుపులోకి తీసుకొని రెండు రోజుల పాటు ప్రశ్నించారు. పోస్టుమార్టం రిపోర్టులో అమ్మాయి ఛాతీపై, పొట్టపై బలంగా దాడి చేయడంతో కాలేయం దెబ్బతిందని గుర్తించారు. దాడి చేసిన వ్యక్తుల్లో ముగ్గురి ప్రమేయం ఉండొచ్చని అనుమానిస్తున్న పోలీసులకు వారికి సంబంధించిన కొన్ని కీలక ఆధారాలు లభ్యమయ్యాయి. అమ్మాయిని చంపడానికి కిరాయి ఇచ్చినట్లు అనుమానిస్తున్నారు. హత్య చేయించింది ఎవరనేది ఆధారాలు లభ్యమైనప్పటికీ ఇప్పుడే వెల్లడించలేమని డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. అయితే తమ విచారణలో సంచలన విషయాలు వెల్లడికావడంతోనే దీనిపై స్పష్టమైన నిర్ధారణకు రాలేకున్నారు. మల్లగుల్లాలు పడుతున్నారు. మొదట లోకేశ్, అల్లరి మూకలను అనుమానించిన పోలీసులకు ఇప్పుడు అమ్మాయి తరపు కుటుంబ సభ్యులపైనా సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. కీలకమైన ఆధారాలు లభ్యం కావడంతో కేసును ఛేదిస్తామని డీఐజీ తెలిపారు. అయితే దీనిపై ఎటువంటి ప్రకటన చేయకుండానే డీఐజీ బుధవారం రాత్రి జమ్మలమడుగు నుంచి వెళ్ళిపోయారు. హత్యలో పాల్గొన్నట్లు అనుమానిస్తున్న ముగ్గురిలో ఒకరైనా పోలీసుల అదుపులో ఉన్నారా? అనే అనుమానం కలుగుతోంది. అయితే ఎస్పీ అశోక్ కుమార్ మాత్రం గురువారం గండికోటలో హత్య జరిగిన ప్రాంతానికి వెళ్లి మరోసారి పరిశీలించినట్లు సమాచారం. నిందితులు ఎటువైపు నుంచి వచ్చారు? ఎలా హత్య చేశారు? ఎలా పారిపోయారు? అనేది నిర్ధరించుకున్నారు. సీసీటీవీ కెమెరాలకు చిక్కకుండా ఎటువైపు వెళ్లారు? అనేది కూడా ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. కానీ పోలీస్ అధికారులు ఈ విషయాలను వెల్లడించడం లేదు.

**మళ్ళీ మొదటి నుంచి మొదలుపెట్టారు?..**

ఇంటర్ విద్యార్థిని వైష్ణవి హత్య అసలు నిందితులు ఎవరనేది గుర్తించేందుకు పోలీసులు మల్లగుల్లాలు పడుతున్నారు. సరైన ఆధారాలు లభించకపోవడంతో మళ్లీ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గురువారం సాయంత్రం వరకు జమ్మలమడుగులోనే మకాం వేశారు. పోలీసులు మళ్లీ మొదటి నుంచి అనుమానితులందరినీ ప్రొద్దుటూరుకు తరలించి ప్రశ్నిస్తున్నారని తెలుస్తోంది. సాంకేతికపరమైన ఆధారాల కోసం ఆరా తీస్తున్నారు. మరోసారి గండికోట ప్రాంతంలో సీసీటీవీ దృశ్యాలను సాంకేతిక బృందం క్షుణ్ణంగా అధ్యయనం చేస్తోంది. మొదట అనుమానించిన లోకేశ్ అనే యువకుడిని పోలీసులు మరోసారి ప్రశ్నిస్తున్నారు. గండికోటలో ప్రైవేటు గదులు అద్దెకిస్తున్న యజమానుల గురించి ఆరా తీస్తున్నారు. అయితే ఈ వ్యవహారంలో రాజకీయ ఒత్తిడులు ప్రారంభమైనట్లు ఊహాగానాలు సాగుతున్నాయి. హత్య చేసింది ఏవరు అనేది తమకు ఆధారాలు లభించాయని చెప్పిన డీఐజీ ఆవిషయాన్ని బయటపెట్టకుండానే జమ్మలమడుగు విడిచివెళ్ళారు. బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన మీడియా సమావేశం అర్ధాంతరంగా రద్దు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ కేసు విచారణపై ఇతర పోలీస్ ఉన్నతాధికారులు మాత్రం నోరుమెదపడం లేదు. విచారణ ఏదశలో ఉంది?, అనుమానితులు పారారిలో ఉన్నారా? లేక పోలీసుల అదుపులో ఉన్నారా? వంటి విషయాల రహస్యం వీడటం లేదు. కేసు పూర్తిస్థాయి విచారణకు మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని మాత్రం పోలీస్ వర్గాలు చెబుతున్నాయి. ఏదిఏమైనప్పటికీ వైష్ణవీ హత్య కేసు సస్పెన్షన్ కొనసాగుతోంది.

# ఖాజీపేటలో వైకాపా గాడిన పడేనా

(మొదటి పేజీ తరువాయి)

డిఎల్ తో ఢీ అంటే ఢీ ఆంటూ ఖాజీపేట సర్పంచ్ , ఎంపీటీసీ లను గెలిపించుకుని మండలంలో తనదయిన ముద్ర వేశారు. రాజకీయ వ్యూహకర్తగా పేరొందిన దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి మరియు మండల వ్యాప్తంగా ఆయన అనుచరగణం మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ను వ్యతిరేకిస్తుండటంతో పార్టీ పరిస్థితి పూర్తి డైలమాలో పడింది అనటంలో అతిశయోక్తి లేదు. కొంతమంది వైకాపా తృతీయ శ్రేణి నాయకులు మండల స్థాయి నాయకుల లాగా పెత్తనాలు చేస్తుండటం నాయకులకు ఆగ్రహాన్ని కలిగిస్తోంది . దానికి తోడు మాజీ ఎమ్మెల్యే రఘురామి రెడ్డి కూడా తనకు ఆ పూటకి పబ్బం గడిస్తే చాలు అన్నట్లు వ్యహరిస్తుండటంతో ఖాజీపేట మండలంలో పటిష్టంగా ఉన్న వైకాపా బలహీన పడుతున్నట్లు కనబడుతోంది. వైస్ ఎంపిపి రాజీనామా తర్వాత ఖాళీగా ఉన్న వైస్ ఎంపిపి స్థానానికి ఎన్నిక జరగగా తెలుగుదేశం ఎన్నికకు దూరంగా ఉండగా మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి బలపరచిన అభ్యర్థిని గంగాధర్ రెడ్డి బలపరచిన అభ్యర్థి సునాయాసంగా ఓడించారు. వైకాపా త్రితీయ శ్రేణి నాయకత్వం విశ్వప్రయత్నాలు చేసినా పోటీ చేసిన అభ్యర్థి కాక ఇంకో ఇద్దరు మాత్రం బలపరిచారు . ఆ ఇద్దరు కూడా రఘురామిరెడ్డి మీద అభిమానం మీద ఆయన బలపరచిన అభ్యర్థికి ఓటువేశారు తప్ప త్రితీయ శ్రేణి నాయకులు చేసిందేమీ లేదు ఇలాంటి నాయకులను వెంటపెట్టుకుని మండలం మీద పార్టీ ఎలా పట్టునిలుపుకుంటుందని పరిశీలకుల అంచనా . మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్బంగా దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి బస్టాండ్ కూడలి నందు వేలాది కార్యకర్తలతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం మీడియా తో మాట్లాడుతూ తాను ఎన్నటికీ పార్టీకి విధేయుణ్ణి అనీ వైయస్ రాజశేఖర్ రెడ్డి మీద అభిమానం ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి మీద అంతకుమించిన ప్రేమాభిమాన వాత్సల్యాలు ఉన్నందున సొంత దాయాది అయిన డీఎల్ ని విభేదించి పార్టీ కోసం జగన్మోహన్ రెడ్డి వెంట నడిచానని పక్కన మొరిగే కుక్కల గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదనీ , వార్డు మెంబర్ల కూడ గెలవలేని , కనీసం బూతుల్లో ఎజెంట్లను కూడా నిలపలేని వారి గురించి వ్యాఖ్యానించడం వ్యర్థం అనీ పేర్కొన్నారు . మొన్న జరిగిన పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంకి దుగ్గిరెడ్డి గంగాధర రెడ్డి మరియు ఆయన అనుచర సర్పంచ్ లు , ఎంపిటిసిలు నాయకులు , కార్యకర్తలు గైర్హాజరు కావటంతో దాదాపు ఎనభై శాతం మండల నాయకులు , అభిమానులు పార్టీకి దూరంగా ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. కొంతమంది చోటా నాయకులు తమ వ్యక్తిగత ప్రాపకం కోసం పార్టీ కార్యక్రమంలో ఎలాంటి ప్రజాదరణ మరియు ప్రజల్లో ఎలాంటి గుర్తింపు లేని వ్యక్తుల్ని వేదిక పై కూర్చోపెట్టి సంవత్సరాల నుండి కష్టపడుతున్న నాయకుల్ని కింద కూర్చోపెట్టడం కార్యక్రమానికి హాజరయిన వారు సైతం విస్మయం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా పార్టీ అగ్రనాయకత్వం ఈ విషయాలపై దృష్టి సారించకపోతే పార్టీ పరిస్థితి మరింత డైలమాలో పడుతుందని , పార్టీ మీద అభిమానం ఉండీ కూడా ఇలాంటి వారి చేష్టల వల్ల అభిమానులు పార్టీకి , పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారని విశ్లేషకుల అంచనా.

## చదవడం - మాకిష్టం కార్యక్రమంలో గ్రంధాలయ అధికారి

**మైదుకూరు మేజర్‌న్యూస్:** చాపాడు కేంద్ర శాఖ గ్రంథాలయంలో ప్రతి ఆదివారం ఉదయం చదవడం మాకిష్టం కార్యక్రమం జరుగుతుందని గ్రంథాలయ అధికారి జె.శివశంకర్ రెడ్డి తెలిపారు. చాపాడు ఉర్దూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలికి గ్రంథాల అధికారి జే. శివ శంకర్ రెడ్డి లేఖ ద్వారా విన్నవించు కున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులకు చదువుకోవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాబట్టి ఉర్దూ హైస్కూల్ నుండి విద్యార్థిని విద్యార్థులను ప్రతి ఆదివారం గ్రంథాలయానికి పంపవలసిందిగా కోరారు.



## త్రిబుల్ ఐటీ సీట్ కోసం మండల టాపర్ ఎదురుచూపు

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారి మఠం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2024బి2025 విద్యా సంవత్సరం పదవ తరగతిలో మండల టాపర్‌గా నిలిచిన కటారు వెంకట నవ్య శ్రీ త్రిబుల్ ఐటీ సీటు కోసం ఎదురుచూస్తున్నది. బ్రహ్మంగారిమఠం మండలంలో రెండు విడతలలో ఎవరికి కూడా త్రిబుల్ ఐటీ సీటు రాకపోవడంపై మెరిట్ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కటారు వెంకట నవ్య శ్రీ అనే విద్యార్థినీ మండల కేంద్రం లోని శ్రీ గోవింద మాంబ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల యందు విద్యను అభ్యసించి 566 మార్కులు సాధించి పాఠశాలల మండల టాపర్ గా నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి మండల టాపర్ గా నిలిచిన కటారు వెంకట నవ్యశ్రీ అనే విద్యార్థినికి త్రిబుల్ ఐటీలో సీటు వచ్చే విధముగా కృషి చేయాలని ఆ విద్యార్థిని వేడుకుంటుంది.

## జనసేన పార్టీ బలీయమైన శక్తిగా ఎదగాలి

### వీర మహిళ విజయలక్ష్మి దేవి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఎన్డీఏ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా పోరుమామిళ్లలో ప్రభుత్వ వైద్యశాల నందు జనసేన వీర మహిళ శీలంశెట్టి విజయలక్ష్మి దేవి ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్ పండ్లు పంచి పెట్టడం జరిగింది. వీర మహిళా విజయలక్ష్మి దేవి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలకు వైద్యం ఎలా అందుతుందని హాస్పిటల్లో డాక్టర్లు అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరువయ్యేలా జనసేన కార్యకర్తలు అందరూ దగ్గరుండి చూసుకోవాలి అన్నారు. అంతేకాకుండా వచ్చే రోజుల్లో జనసేన పార్టీని ఒక బలీయమైన శక్తిగా ఆంధ్రప్రదేశ్లో తయారు చేసుకోవాలని. బడుగు, బలహీన వర్గాల కోసం తన వ్యక్తిగత జీవితాన్ని ఆదాయాన్ని పక్కనపెట్టి ప్రజల కోసం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రతి క్షణం రాష్ట్ర ప్రజల కోసం తపిస్తున్న మన నాయకుడు కొణిదల పవన్ కళ్యాణ్ కు మనందరం కలసి కట్టుగా పనిచేస్తూ ఆయనకు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆమె తెలియజేశారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం కమిటీ మెంబర్ కోటపాటి వెంకటేష్, జనసేన సీనియర్ నాయకులు శీలంశెట్టి లక్ష్మయ్య, నాయకులు నగిరి రమణయ్య. కార్యకర్త తమ్మిశెట్టి రమణయ్య. బొల్లు వెంకటసుబ్బయ్య . పాతకడప సిద్దయ్య. మైనార్టీ నాయకులు ఇమ్రాన్, లకిడి వంశీ, ప్రభుత్వ వైద్యురాలు. లకిడి నాగలక్ష్మి. ఫిజియోథెరపీ వైద్యులు మరియు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ ఎరువుల దుకాణాల పై విజిలెన్స్ అధికారుల తనిఖీ..!



బద్వేల్ మేజర్‌న్యూస్ : బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేల్, గోపవరం మండల ఎరువుల దుకాణలపై విజిలెన్స్ స్క్వాడ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం తనిఖీలు నిర్వహించారు, గోపవరం మండలం పరిధి లోని సాయికృష్ణ ట్రేడర్స్‌లో లైసెన్స్‌లు, స్టాక్ రిజిస్టర్లు, మరియు స్టాక్ గోడౌన్‌లను తనిఖీ చేశారు అనంతరం బద్వేల్ మండలం లోని మనగ్రోమోర్ సెంటర్‌ని తనిఖీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మేరకే రైతులకు ఎరువులు, పురుగు మందులు ఏంఆర్పి ధరలకే అమ్మాలని ఆయన సూచించారు. అలాకాకుండా ఎమ్మార్పీ తరాల కంటే ఎక్కువ మొత్తంలో విక్రయాలు చేయబడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రతి ఎరువుల దుకాణం నందు అలాగే స్టాక్ బోర్డు(ధరలపట్టిక) తప్పనిసరిగా అప్డేట్ చేయాలని సూచించారు ఈ తనిఖీ ల్లో సహాయ వ్యవసాయ సంచాలకులు రామక్రిష్ణ, జేడిఏ ఆఫీస్ వ్యవసాయ అధికారి గోవర్ధన్, గోపవరం మండల వ్యవసాయ అధికారి విజయరావు, బద్వేల్ మండల వ్యవసాయ అధికారి అరుణ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, నైతిక విలువలు విద్యార్థుల జీవితానికి మలుపు

### మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన

ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: నైతిక విలువలతో కూడిన క్రమశిక్షణతో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని మానవతా సెంట్రల్ కమిటీ డైరెక్టర్స్ రామాంజనేయరెడ్డి, రాటాల గోపి, విద్యా కమిటీ చైర్మన్ బాల ఎల్లారెడ్డి పేర్కొన్నారు. గురువారం కెరీర్ గైడెన్స్ మోరల్ వాల్యూస్ అంశంపై ఎర్రగుంట్ల మానవతా శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ రామాంజనేయరెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ తల్లిదండ్రులను నిత్యము గౌరవిస్తూ నీతి నియమాలను పాటించినప్పుడే యువత సన్మార్గంలో ముందుకేలగలదని తెలిపారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,మంచి సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. జీవిత లక్ష్యాన్ని ముందుగానే నిర్ణయించుకొని అందుకు తగ్గట్టుగా బేస్ ను ఏర్పాటు చేసు కోవాలని కోరారు. విద్యార్థులను మానవతా సంస్థ నిత్యం ప్రోత్సహిస్తుందని వారికి అన్ని విధాలుగా అండగా ఉంటూ ముందుకు తీసుకెళుతుందన్నారు. విద్యార్థి దశలో పదవ తరగతి అన్నది ఎంతో కీలక దశ అని ఇక్కడ బాగా చది వి ఇంటర్మీడియట్లో మంచి సబ్జెక్టును ఎన్నుకుంటే భవిష్యత్ తరం ఆనందదా యకంగా ఉంటుందన్నారు. విద్యార్థులు ప్రయోజకులైనప్పుడే తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనంద భాష్పాలు వెల్లి విరుస్తాయని మండల శాఖ చైర్మన్ డి. రఘురాం రెడ్డి పేర్కొన్నారు. ఆజన్మాంతం తల్లిదండ్రులను మరవద్దని సూచించారు. సమయ పాలన విద్యార్థుల బంగారు బాటను శాసిస్తుందన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో



ఉత్తమ ఫలితాలు సాధించిన ఎం సంగీత, ఎం.మనీ వి. గురు కౌశిక్ రెడ్డి 9వ తరగతికి చెందిన ఎం. సుహాసులకు మానవత ప్రోత్సాహ బహుమతులుగా 1000 రూపాయలు 800 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సెంట్రల్ కమిటీకి చెందిన రామాంజనేయరెడ్డి, రాటాల గోపి, బాల ఎల్లారెడ్డి, ఎర్రగుంట్ల చైర్మన్ డి రఘురాం రెడ్డి అధ్యక్షుడు ఎస్. మధుసూదన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జి.రాఘవరెడ్డి, డైరెక్టర్ సతీష్,ఎగ్జిక్యూటివ్ నెంబర్ తిరుపాల్రెడ్డి,గౌరవ సభ్యులు మేడా రమేష్,మల్లికార్జున రెడ్డి, శ్రీరాములు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరిగా ఉన్న వృద్ధ మహిళలే టార్గెట్

కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : కడప జిల్లాలో పలు ప్రాంతాలలో చోరీలకు పాల్పడిన గొలుసు దొంగను పెండ్లి మర్రి పోలీసులు అరెస్టు చేశారు, గురువారం డిఎస్పి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిఎస్పి వెంకటేశ్వర్లు వివరాలు వెల్లడించారు, జమ్మలమడుగు నియోజకవర్గం లోని దేవగుడి గ్రామానికి చెందిన నవీన్ మొదట కూరగాయల వ్యాపారము, ఆటో డ్రైవింగ్ చేసేవాడని ఆయన అన్నారు, జల్సాలకు అలవాటుపడి చోరీలు చేయడం మొదలుపెట్టాడు, ఇతను మొదట ఒంటరి మహిళలను టార్గెట్ చేసి వారి వద్దకు వెళ్లి దాహంగా ఉంది మంచినీళ్లు కావాలని అడిగి వారు ఇంట్లోకి వెళ్ళేటప్పుడు వెనకవైపు వారితో పాటు వెళ్లి వారి మెడలోని బంగారు గొలుసును తెంచుకొని అక్కడినుండి ద్విచక్ర వాహనంపై పారిపోయేవాడని తెలిపారు, దొంగలించిన బంగారు గొలుసులను అమ్మడానికి ప్రయత్నించినప్పుడు బంగారు దుకాణదారులు దొంగను బిల్లు చూపించమని అడగ్గా భయంతో తిరిగి గొలుసులు అన్ని తీసుకొని పై వారింట్లో దాచిపెట్టేవాడని తెలిపారు, ఈ నేపథ్యంలో కడప జిల్లాలోని చెన్నూరు, కమలాపురం, పెల్లి మర్రి, తొండూరు, పులివెందుల, వీరపునాయునిపల్లె, మండలాల్లోని అనేక గ్రామాలలో చోరీలకు పాల్పడ్డాడని ఆయన అన్నారు, కడప రూరల్ సీఐ చల్లని దొర ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు, అతడు చోరీ దృశ్యాలు సిసి కెమెరాలలో రికార్డయ్యాయి వాటి ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించి జులై రెండవ తేదీన వైవి యూనివర్సిటీ వద్ద స్కూటర్ లో వెళ్తున్న నవీన్ అరెస్ట్ చేశారు అతని వద్ద నుంచి ఒక ద్విచక్ర వాహనం, 1,5 కేజీ గంజాయి, 140 గ్రాములు బం గారు చైన్లు స్వాధీనం చేసుకున్నారు, నిందితున్ని కోర్టుకు హాజరు పరిచి తిరిగి కోర్టు ద్వారా అనుమతి తీసుకొని పోలీసులు కస్టడీలో విచారించగా జిల్లాలో మరో 6 కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు పేర్కొన్నారు, ఈ కేసులో ఎంతో చాకచక్యంగా నిందితున్ని పట్టుకున్న కడప రూరల్ సీఐ చల్లని ధర, పెళ్లిమర్రి ఎస్సై మధు




సూదన్‌రెడ్డి,వివిఎన్‌పల్లి ఎస్ఐ, సిబ్బందిని డిఎస్పివెంకటేశ్వర్లు అభినందించారు,

**జమ్మలమడుగు నియోజకవర్గ దేవగుడికి చెందిన నవీన్ అరెస్ట్**

జూన్ రెండు 2025వ తేదీ వైవియూనివర్సిటీ వద్ద స్కూటర్లో వెళ్తున్న నవీన్ ను అరెస్టు చేశామన్నారు. అతని వద్ద నుంచి 1.5 కేజీ గంజాయి స్వాధీ నం చేసుకున్నామన్నారు. అనంతరం ముద్దాయిని విచారించగా మరో 6 కేసుల్లో నిందితుడుగా ఉన్నట్లు తెలిసింది. అతని వద్ద నుంచి 140 గ్రాముల బంగారు మరియు స్కూటర్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఒంటరి మహిళలను టార్గెట్ చేసి మంచినీళ్లు అడిగి చైన్ స్నాచింగ్‌కు నవీన్ పాల్పడేవాడన్నారు. నిం దితుడు స్వగ్రామంలో కూరగాయల వ్యాపారం మరియు ఆటో డ్రైవింగ్ చేస్తు న్నట్లు తెలిసిందన్నారు. ఈ కేసులో ఎంతో చాకచక్యంగా నిందితున్ని పట్టుకున్న కడప రూరల్ సీఐ, ఎస్ఐ మరియు వివిఎన్ పల్లి, పెండ్లిమర్రి ఎస్ఐ సిబ్బందిని డిఎస్పి వెంకటేశ్వర్లు.. అభినందించారు.

# ప్రజల ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే చంద్రన్న లక్ష్యం

వల్లూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని ప్రజల ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్షమని కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణచంద్ర రెడ్డి అన్నారు, గురువారం మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పాల్గొని అధికారులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగారు, రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలనేదే ప్రభుత్వం యొక్క లక్ష్యమని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పథకాలు అందుతున్నాయా లేదా అంటూ ప్రశ్నించారు. వచ్చే ఆగస్టు 15 నుండి మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి జరగాలనేదే ముఖ్యమంత్రి లక్షమన్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే గుంతల రోడ్డులకు మోక్షం లభించిందన్నారు. ఎవరికైనా సంక్షేమ ఫలాలు అందకపోతే సంబంధిత అధికారులను కలవాలని సూచించారు. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి పథకం ద్వారా ఇంటిలో ఒకరికి మాత్రమే ఇచ్చారని, అయితే ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో చెప్పిన మాట ప్రకారం చంద్రన్న ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ పథకం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ పీడీ అది శేషరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ రఘురాం,



ఈఓపి ఆర్ డి శ్రీధర్, డిటి, ఆర్డబ్ల్యూఎస్, ఏపీఎం పూర్ణిమ, ఏపీవో సుధారాణి, పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఎంఈఓ లిల్లమ్మ, నిమ్మకాయల రమణారెడ్డి, మల్లికార్జున రెడ్డి, ఏనుగుల కృష్ణయ్య, ధూళి రవి, ధూళి శంకర్, ఎర్రమాచు రామసుబ్బారెడ్డి, శంకర్ రెడ్డి, నాగ సుబ్బారెడ్డి, చల్లసునీల్‌కుమార్ రెడ్డి, హరి కృష్ణ యాదవ్, కృష్ణారెడ్డి, చిట్టిబాబు, రాజేష్, సురేష్, చెన్నూరు మండల అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, చల్లా సునీల్ కుమార్ రెడ్డి, సుధా మదన్ మోహన్ రెడ్డి, ఎల్లప్ప గారి రామచంద్ర రెడ్డి, నరసింహ, లక్ష్మీనారాయణరెడ్డి, ఆకుల శ్రీనివాసులు, ఆకుల వెంకటసుబ్బయ్య, మామిళ్ళ చెన్నారెడ్డి, పెంచల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రామకృష్ణారెడ్డి, పుత్తా ఈశ్వర్ రెడ్డి, శివ కేశవరెడ్డి, సచివాలయ సిబ్బంది, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# అట్లూరులో వైసిపి విస్తృత స్థాయి సమావేశం

**బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ క్యూ ఆర్ కోడ్ ఆవిష్కరణ**
**హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ సుధా, ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి**
**వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డి**






**అట్లూరు, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు మేనిఫెస్టో లో హామీలను పెట్టి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మేనిఫెస్టోలో ఉన్న పథకాలన్నిటిని అమలు చేస్తామని చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేసి ముఖ్యమంత్రిగా ఏడాది దాటినా కూడా మేనిఫెస్టోను గాలికి వదిలేశాడని బాబు అంటేనే మోసం అని టిడిపి వాళ్ళు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పేరిట ప్రజలలో తిరిగి గెలిచిన వెంటనే సంక్షేమ పథకాలను అమలు చేస్తామని సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఏ పథకాన్ని అమలు చేయకుండా ప్రజలను మోసం చేశాడని చంద్రబాబు చేసిన మోసాన్ని గాలికి వదిలేసిన మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకెళ్లాలని ప్రతి కుటుంబాన్ని కూడా సందర్శించి చంద్రబాబు ఏ విధంగా మోసం చేశాడో వారికి పూర్తిగా వివరించాలనే ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ పేరుమీద ప్రజలలోకి వెళ్లాలని వారి చేసిన మోసాన్ని వారి చేసే అరాచకాలను ప్రజలకు తెలియజేయాలని పిలుపు ఇచ్చిన నేపథ్యంలో బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలం లో గురువారం అట్లూరు మండల వైసీపీ అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అట్లూరు వైసిపి విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డి లు హాజరయ్యారు అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్ర బాబు సూపర్ సిక్స్ అని ఎన్నికలు ముందు ఊదరకొట్టి ఇప్పుడు హామీలు నెరవేర్చకుండా పూటకో ఒక అపద్ధం చెప్తూ ప్రజలను మోసం చేస్తున్నారని చంద్రబాబు అంటేనే మోసం అని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఎద్దేవా చేశారు. చంద్రబాబు మీరు చెప్పిన పథకాలన్నీ ఏమ య్యాయి అంటూ నిలదీశారు రైతులకు ఇస్తా అన్న 20000 వేలు ఆడబిడ్డలకు నెలకు 1500 ఇస్తా అన్న పథకం ఏమైంది ఆడబిడ్డలకు ఉచిత బస్ ఏమైంది ఇంటి ఇంటికి బాబు వస్తే ఇంటింటికి ఒక ఉద్యోగం అన్నావే ఏమైంది ఉద్యోగాలు లేక అల్లాడిపోతున్న యువత కోసం నువ్వు చెప్పిన నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఎక్కడ 50 సంవత్సరాలు దాటిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు పెన్షన్ ఇస్తానని చెప్పావే పెన్షన్ కోసం రాష్ట్రంలో లక్షల మంది ప్రజలు ఎదురుచూస్తున్నారని ప్రశ్నించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో నోటికి ఏది వస్తే అది చెప్పేసి పథకాలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను మభ్య పెట్టారని చంద్రబాబును నమ్మొద్దని వారు చెప్పిన మేనిఫెస్టోను మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నమ్మొద్దని లెక్కలతో సహా రాష్ట్ర ప్రజలకు ప్రొజెక్టర్ ద్వారా చూపించారని ఏదైతే మోసపోయారో ప్రజలు వారి గడపలకు వెళ్లి చంద్రబాబు చేసిన మోసం బాబును నమ్మితే మోసం గ్యారంటీ అనే నినాదాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలలోకి ఇంకా బలంగా తీసుకెళ్లాలని వచ్చే ఎలక్షన్లలో జగనన్నను భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రతి కుటుంబంలోని వ్యక్తులు భాగస్వామ్యం కావాలని జగనన్నకు తోడు ఉండేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్సిపి పార్టీ అభిమానులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమం లో అట్లూరు వైసిపి మండల అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సూరా రెడ్డి, మడమాల బాలముని రెడ్డి, మల్లికార్జున రెడ్డి, మాధవ్ రెడ్డి వైసిపి జిల్లా కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ రాజవోలు వెంకటసుబ్బారెడ్డి, లక్ష్మి రెడ్డి ప్రజా ప్రతినిధులు , వైయస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రైతుల విద్యుత్ సమస్యలపై

# వెంటనే స్పందించాలి


**వినియోగదారులకు అందుబాటులో ఉండాలి**
**కొత్త విద్యుత్ సర్వీసుల విడుదలలో జాప్యం ఉండరాదు**
**సోలార్ రూఫ్ టాప్ తో గృహాలకు ఉచిత విద్యుత్**
**కలిసి కట్టుగా విద్యుత్ పనులు చేసుకొంటేనే**
**విద్యుత్ ప్రమాదాలు నివారించగలం**
**జిల్లా విద్యుత్ శాఖ అధికారి సుపరింటెండింగ్ ఇంజనీర్ యస్.రమణ**




**తొండూరు, మేజర్న్యూస్ :** తొండూరు మండలం మదురు ప్రాంతంలో సబ్‌స్టేషన్, తొండూరు లో లైన్లు మరియు ట్రాన్స్ఫార్మర్లను క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలించారు. తదుపరి తొండూరు మరియు సింహాద్రిపురం మండలాల సిబ్బందితో మరియు అధికారులతో తొండూరు విద్యుత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి కింద విధంగా తెలియజేశారు. ఆధునికతను ఉపయోగించుకుని వినియోగదారుల విద్యుత్ సమస్యలను పరిష్కరించండి. విద్యుత్ సమస్యల పై వినియోగదారులు వ్యయ ప్రాసలకు గురి కాకుండా వారి సమస్యలను సావధానంగా విని పరిష్కరించండి. కొత్త విద్యుత్ సర్వీసుల విడుదలలో జాప్యం ఉండరాదు. నిర్దిష్ట కాలంలో సర్వీసుల విడుదల చెయ్యాలని లేనిచో సమయాన్ని బట్టి వినియోగదారులకు తిరిగి అపరాధ రుసుము చెల్లించ వలసి ఉంటుందని హెచ్చరించారు. గృహ వినియోగదారులు ఉచిత విద్యుత్ పొందుటకు ప్రధాన మంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం క్రింద గృహాలకి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు పై అతి తక్కువ వడ్డీ రేటుతో బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయని మరియు 98 వేల రూపాయల వరకు సబ్సిడీ ప్రోత్సహకాలను అందిస్తుంది ఈ అవకాశాలను ఉపయోగించుకొనే విధంగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి పురోగతిని పెంచాలని తెలియచేసారు. వినియోగదారులకు అందించే సేవలు ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, రికనేక్షన్ వంటివి వినియోగదారులు అసౌకర్యానికి గురు కాకుండా సకాలంలో పూర్తీ చెయాలని హెచ్చరించారు. ఫిర్యాదులు లేని సేవలు వినియోగదారులకు అందించాలని అదేదించారు. అంతరాయాలు అధికంగా ఉన్నాయి. వినియోగదారులు అంతరాయాలను సహించే పరిస్థితిలో లేరు. లైన్లలో తిరిగి సమస్యలను గుర్తించి ముందస్తు మరమ్మత్తులు చేసి అంతరాయలను అరికట్టి నిరంతర నాణ్యమైన విద్యుత్ అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ట్రాన్సఫార్మర్ వైఫల్యాలు అధికంగా ఉన్నాయి.. వీటి వలన సంస్థకు నష్టం వాటిల్లటమే కాకుండా వినియోగదారునికి అంతరాయం ఏర్పడుతుంది. వైఫల్యాలు తగ్గించాలి. ఈ కార్యక్రమంలో పులివెందుల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ప్రసాద్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జయ సుధాకర్ రెడ్డి, ఏఈ. బాల సంజీవులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి పులివెందుల డివిజన్ పరిధిలోని వేంపల్లి, చక్రాయిపేట, వేముల, పులివెందుల, లింగాల, సింహాద్రిపురం, తొండూరు మండలాల క్షేత్రస్థాయి అధికారులతో పులివెందుల డివిజనల్ విద్యుత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# కెసి ఆయకట్టు సస్యశ్యామలం

**ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం**
**ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..**



**వల్లూరు మేజర్న్యూస్ :** ప్రతి ఎకరాకు సాగునీరు అందించి కెసి ఆయకట్టును సస్యశ్యామలం చేస్తామని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చేతన్య రెడ్డి అన్నారు, గురువారం ఆదినిమాయపల్లె ఆనకట్ట నుండి ఎమ్మెల్యే చేతుల మీదుగా కెసి కాలువకు సాగునీరు విడుదల చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామన్నారు, కెసి ఆయకట్టు పరిధిలో రెండవ పంటకు సాగునీరు అందించేందుకు ఇరిగేషన్ అధికారులు కృషి చేస్తున్నారన్నారు కెసి కాలువల్లో పూడికతీత మరమ్మత్తుల పనులకు 1.20 కోట్ల నిధులు మంజూరు చేయించామన్నారు ఇప్పటికే పూడికతీత పనులు పూర్తయ్యాయని అక్కడక్కడ మరమ్మత్తుల పనులు చేపట్టడం జరుగుతుందన్నారు మిగిలినజి ఎన్ ఎస్ ఎస్ పనులు పూర్తి చేసి కడప వరకు సాగునీరు అందించే లక్ష్యంగా విధులు కేటాయించాలని మహానాడులో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు ఒకటి లేదా ఒకటిన్నర సంవత్సరంలోపు 1000 కోట్లు కేటాయించి ఆ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు, కెసి కాలువ పరిధి కమలాపురం నియోజకవర్గం లో 7500 ఎకరాలు జిఎన్ఎస్ఎస్ పనులు పూర్తయితే రెండు కాలువల ద్వారా నియోజకవర్గంలోప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు ఒకవైపు సంక్షేమం అభివృద్ధి రైతుకు అండగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు ఏదైనా పని చేయాలనేదృఢ సంకల్పం ఏర్పడినప్పుడు ఆ పనులు సాధ్యమైతాయన్నారు ఆనకట్టనుండి కెసికాలవకు 150 క్యూసెక్కుల నీటిని వదిలారు, ఈ కార్యక్రమంలో దోమ పిడి అడిసెషరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి, ఏఈ గంగిరెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ మా భాష, డిఈ చిన్న పుల్లయ్య, లస్కర్ రఘురాంరెడ్డి, ఎంపీడీఓ రఘురాం, ఈఓపి ఆర్ డి శ్రీధర్, డిటి, ఆర్డబ్ల్యూఎస్, ఏపీఎం పూర్ణిమ, ఏపీవో సుధారాణి, పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఎంఈఓ లిల్లమ్మ, నిమ్మకాయల రమణారెడ్డి, మల్లికార్జున రెడ్డి, ఏనుగుల కృష్ణయ్య, ధూళి రవి, ధూళి శంకర్, ఎర్రమాచు రామసుబ్బారెడ్డి, శంకర్ రెడ్డి, నాగ సుబ్బారెడ్డి, చల్ల సునీల్ కుమార్ రెడ్డి, హరికృష్ణ యాదవ్, కృష్ణారెడ్డి, చిట్టిబాబు, రాజేష్, సురేష్, చెన్నూరు మండల అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, చల్లా సునీల్ కుమార్ రెడ్డి, సుధా మదన్ మోహన్ రెడ్డి, ఎల్లప్ప గారి రామచంద్ర రెడ్డి, నరసింహ, లక్ష్మీనారాయణరెడ్డి, ఆకుల శ్రీనివాసులు, ఆకుల వెంకటసుబ్బయ్య, మామిళ్ళ చెన్నారెడ్డి, పెంచల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రామకృష్ణారెడ్డి, పుత్తా ఈశ్వర్ రెడ్డి, శివ కేశవరెడ్డి, సచివాలయ సిబ్బంది, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# బద్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పి. విజయలక్ష్మి

**కడప బ్యూరో - మేజర్ న్యూస్ :** జిల్లాలోని బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా భారతీయ జనతా పార్టీ(బీజేపీ)కి చెందిన పి. విజయలక్ష్మిని నియమిస్తూ గురువారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత నామినేటెడ్ పదవుల భర్తీ చేపట్టింది. ఇప్పటికే పలుదపాలుగా మార్కెట్ కమిటీలు, సహకార సంఘాలకు పాలకవర్గాలను నియమించిన ప్రభుత్వం తాజాగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా 66 వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఖరారు చేసింది. ఇందులో కూటమి పార్టీలైన జనసేనకు 9 , బీజేపీకి 4 చైర్మన్ల పదవులు దక్కాయి. మొత్తం 66 చైర్మన్ పదవుల్లో బీసీలకు 17, ఎస్సీ 10, ఎస్టీ 5, మైనారిటీలకు 5 పదవులు కట్టబెట్టారు. కడప జిల్లా బద్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా భారతీయ జనతా పార్టీ(బీజేపీ)కి చెందిన పలుగుజుల విజయలక్ష్మిని నియమిస్తూ ఉత్తరంలో జారీ చేసింది. కాగా మొత్తం 66 మార్కెట్ కమిటీలకు చైర్మన్లను ప్రకటించగా ఈ జాబితాలో బద్వేల్ కు మాత్రమే చోటు కల్పించారు.

# విద్యుత్ కార్మిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## జులై 21 న చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరణ

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం జూలై 21న చలో విజయవాడ కార్యక్రమం చేపట్టామని ఈ కార్యక్రమానికి ఉద్యోగులు, కార్మికులు తరలిరావాలని ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్న శివయ్య పిలుపునిచ్చారు. గురువారం ఆర్టిపిపి హౌస్ మెయిన్ గేటు వద్ద చలో విజయవాడ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్తు సంస్థలలో ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు . విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగులను సంస్థలో విలీనం చేసి మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా సంస్థ ద్వారానే నేరుగా వేతనాలు చెల్లించాలన్నారు. ఒప్పంద కార్మికులకు 2022 పిఆర్సి వేతన బకాయిలు నేటికీ చెల్లించలేదని కార్మికులపై వివక్ష విడనాడి వెంటనే వేతనం బకాయిలు మొత్తం ఒకేసారి చెల్లించాలని డిమాండ్ చేశారు విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బందికి అర్హత ఉన్నప్పటికీ ప్రమోషన్లు కరువయ్యాయన్నారు. వెంటనే వారికి అర్హతకు తగిన ప్రమోషన్లు ఇచ్చి న్యాయం చేయాలన్నారు. విద్యుత్




సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ అపరమిత నగదురహిత వైద్య సేవలు అందించాలని , 1999 బి2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ పునరుద్ధించాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు ఉద్యోగులు కార్మిక సమస్యలు పరిష్కారం కోసం గతంలో అనేక మార్లు యాజమాన్యానికి ప్రభుత్వానికి విన్నవించినా చీమకుట్టినట్టు కూడా లేదన్నారు .ఈ కార్యక్రమంలో జెన్కో కార్యదర్శి యం గంగాధర్, ప్రాంతీయ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ నూన్ బాషా. కె ఓబులేసు. జి బాలసుబ్బన్న, పి సుబ్బారాయుడు. హెచ్ నర్సింహా ఖాసీం, కాంటాక్ట్ వింగ్ జెన్కో కార్యదర్శి. రాము ప్రాంతీయ కార్యదర్శి. సాంబ శివారెడ్డి.డి దస్తగిరి. గంగాధర్, శివన్న, చంద్రశేఖర్, శివా నాగయ్య , రమణయ్య లు తదితరులు పాల్గొన్నారు

# నేడు ముగ్గురు అమ్మవార్లకు శ్రీ ఏరువాక గంగమ్మ తల్లి ఆలయం నుంచి చీరే సారే పంపిణీ



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :**ఆషాఢ మాసం ను పురస్కరించుకొని ఎర్రగుంట్ల పట్టణంలో శాంతినగర్ కాలనీలో వెలసిన శ్రీ ఏరువాక గంగమ్మ తల్లి ఆలయం నుంచి నడి ఊరులో ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి , శ్రీ చౌడేశ్వరి అమ్మవారికి, శ్రీ అంకమ్మ అమ్మవార్లకు సారే, చీరే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు శ్రీ ఏరువాక గంగమ్మ తల్లి ఆలయ సేవా సమితి గురువారం తెలియజేశారు. ఇందుకు సంబం ధించి ఆలయంలో మహిళా భక్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు. ఈ కార్యక్రమ నడి ఊరు రామాల యం నుంచి శుక్రవారం ఉదయం 9 గంటలకు శ్రీశ్రీశ్రీ ఏరువాక గంగమ్మ టెంపుల్ సేవా సమితి కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు మహిళలు 8.45 నిమిషాలకు ఆలయమునకు చేసుకోవలసి నదిగా కోరారు. శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు నడి వూరు రామాలయం నుంచి శ్రీశ్రీశ్రీ ఏరువాక గంగమ్మ అమ్మవారికి సారే చీరే తీసుకెళ్తున్నారు. కావున భక్తులందరూ నడి ఊరు రామాలయం వద్దకు సాయంత్రం ఐదు గంటలకు చేరుకోవాలని ఆలయ కమిటీ తెలియజేశారు. అలాగే అమ్మవారికి భక్తులు ఎవరైనా సారే చీర స్వతహాగా తీసుకొని రావచ్చును. అమ్మవారికి నేరుగా కూడా ఆలయంలో సమర్పించవచ్చు అని అన్నారు

# ఉద్యానవన పంటలను పరిశీలించిన డ్వామా పి.డి.

## ఆది శేషారెడ్డి.. – పాల్గొన్న పెండ్లిమర్రి ఏ.పి. ఓ. ఓబులమ్మ ,చర్లోపల్లె సర్పంచ్ ఎస్. పి. జి. ఆర్..

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** గురువారం నాడు కడప జిల్లా డ్వామా పి.డి. ఆది శేషారెడ్డి పెండ్లిమర్రి మండలం చెర్లోపల్లి పంచాయతీ లోని పగడాల పల్లి లోని పాఠశాల ప్రాంగణంలో రైతులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,, ఈరోజు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాలకు సంబంధించి కమ్యూనిటీ పరంగా గాని కుటుంబాలకు సంబంధించి వ్యక్తిగత పరంగా లబ్ధి పొందేటటువంటి పథకాలు డిజైన్ చేసుకొని ఈ కూటమి ప్రభుత్వం పంచాయతీ రాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో , ఆదేశాలతో మనకు వచ్చేటటువంటి ఉపాధి హామీ లో మనకు చెందిన వేతన రూపంలో మనం ఖర్చు పెట్టేటటువంటి, అప్రూవల్ అయ్యేటటువంటి మెటీరియల్ కాంపోనెంట్ ని ప్రణాళిక బద్ధంగా ఉపయోగించుకుని పల్లెల్లో ఏదైతే ప్రజలు కోరుకుంటున్నారో అటువంటి ముఖ్యమైన పనులకు ఇచ్చే విధంగా ప్రణాళిక బద్ధంగా చేపట్టడం జరుగుతున్నదని అందులో ముఖ్యంగా ఈ పల్లె పంట కార్యక్రమంలో భాగంగా మనకు కమ్యూనిటీ పరంగా తీసుకునే విన్సెంట్ ఇంటర్నల్ గా సీసీ రోడ్లు వేసుకోవడం పారిశుద్ధ్యన్ని అభివృద్ధి చేసుకోవడం,, దీనితోపాటు ప్రతి గ్రామంలో కెటిల్ క్రాఫ్ట్స్, ఇవి కాకుండా మనకు వ్యక్తిగతంగా ఉపయోగకరంగా చేసుకోవటం జరుగుతూ ఉందని ముఖ్యంగా ఈ రోజు ఈ పంచాయతీలో హార్టికల్చర్ కు సంబంధించి రైతు పొలాన్ని మనం చూడబోతున్నామని,, అలాగే దీనితోపాటు ఈ గ్రామంలో వేసిన సి.సి రోడ్లు, పశువుల దాహార్తికి సంబంధించిన పశువుల తొట్టె లను, అలాగే పురాతన కోనేరు లను వృధా కాకుండా అభివృద్ధి చేస్తున్నామని, జిల్లా మొత్తం మీద సి.సి. రోడ్లు 121 కోట్ల రూపాయలు శాంక్షన్ చేసుకున్నామని



ఇందులో పోయిన సంవత్సరంలో 1060 పనులను 182 కిలోమీటర్లమేర రహదారులు వేసామని, మొత్తం మీద 80 కోట్ల రూపా యలు వ్యయం కాగా ఇప్పటికే 40 కోట్ల రూపాయలు చెల్లిం చడం జరిగిందని పత్రికా ముఖంగా తెలిపారు....తర్వాత చెర్లోపల్లి సర్పంచ్ మాట్లాడుతూ.. ముఖ్యంగా నూతన ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సరం దాటి పోయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ యువ నేత నారా లోకేష్ ల నాయకత్వంలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి సారధ్యంలో అభివృద్ధి గత ప్రభుత్వంతో పోల్చు కుంటే పరుగులు పెడుతుందనే చెప్పవచ్చని,, సీసీ రోడ్లు గోశాలలు పశువుల తొట్టెలు, ఉద్యానవన పంటలు కడప జిల్లా మొత్తం మీద అందులో మా మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ అభివృద్ధిలో ఉందని చెప్పగలు గుతున్నందుకు సంతోషంగా ఉందని,మా పంచాయతీలోనే పాఠశాలలు మూడు ఉన్నాయని వాటిలో కస్తూర్బా,, డిగ్రీ కాలేజీలకు సిమెంట్ రోడ్డు వేయవలసిన అవసరం ఉందని వీరికి దాదాపు 30 లక్షలు కావచ్చని, వీటికోసం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ మరియు మా ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి సహకరి స్తారనే నమ్మకం మాపంచాయతీ ప్రజల్లో ఉందని తెలిపారు......

# అనుమతి లేని నవోదయ కోచింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుపుతున్న నవోదయ కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని గురువారం కడప ఎస్.ఎఫ్.ఐ కార్యాలయం లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా చదువు పేరుతో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యార్థుల ను, విద్యార్థి తల్లిదండ్రులకు మోసమాట లు చెప్పి వేల రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకువాలని వారన్నారు. అలానే ముక్యంగా కడప, బద్వేల్, ప్రొద్దుటూరు పోరుమా మిళ్ల ప్రాంతాల్లో వీధి కి ఒకటి కోచింగ్ సెంటర్ లు నడుతున్న ఉన్నత విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోక పోవడం పై పలు అనుమానాలు వస్తున్నాయని అన్నారు.ఇప్పటి కైనా విచారించి అనుమతులు లేని కోచింగ్ సెంటర్ల ని సీజ్ చేసి యాజమాన్యాల పై క్రిమినల్ కేసు లు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ కడప నగర కార్యదర్శి మోహన్, నగర ఉపాధ్యక్షులు శ్రీనువాసులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సెల్ ఫోన్లు వాడరాదు

## – చదువు మీద దృష్టి ఉంచాలి – డాక్టర్ ఎన్. కవితా ప్రసన్న




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు చదువు మీద దృష్టి ఉంచి, కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని మానసిక ఆరోగ్య నిపుణులు డాక్టర్ కవితా ప్రసన్న పేర్కొన్నారు. గురువారం దువ్వూరు మండలం పుల్లారెడ్డి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి నుండి వచ్చిన మానసిక ఆరోగ్య నిపుణులు డాక్టర్ ఎన్. కవితా ప్రసన్న తీవ్ర మైన మానసిక రుగ్మత పైన స్కూల్ పిల్లల కు అవగాహనా కల్పించారు. పిల్లలు చదువు మరియు క్రీడలు, యోగ, ధ్యానంమీద ద్యాస ఉంచాలని, స్కూల్ నుండి ఇంటికి పోయి న తర్వాత టీ వి, సెల్ ఫోన్ నందు యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్, పబ్జి గేమ్స్ చూడకుండా ఉండాలి అని,ప్రతి ఒక్కరూ ఎనిమిది గంటలు నిద్ర పోవాలి అని తెలియ చేశారు. పరీక్షలు సమయం లో వత్తిడి కి గురికాకుండా పరీక్షలు ఫెయిల్ అయినా ఆత్మ హత్య కు ప్రయత్నం చేయవద్దు,మరల పరీక్ష రాయవచ్చు అని తెలియ చేసారు. తీవ్రమైనమానసిక వత్తిడి అది మెదడు అంతరాయం కలిగిస్తూ జ్ఞాపక శక్తి ని కోల్పోతుంది.దానివల్ల రోజువారి జీవితం కష్టంగా మారుతుంది. ఇది ప్రాణాంతకం కాదు. కానీ ప్రమాదకరమైన ప్రవర్తనకు దారి తీయవచ్చు. మూడింట ఒక వంతు మందిలో లక్షణాలు కాలక్రమేనా తీవ్రమవుతాయి పది శాతం మంది ఆత్మహత్య చేసుకుంటారు. అందువల్ల సక్రమంగా చికిత్స చేయిస్తూ జాగ్రత్తగా కనిపెట్టుకొని ఉండాలి. అటువంటి వాళ్ళు ఎవరైనా ఉంటే సోమవారం, బుధవారం శుక్రవారం జిల్లా ఆసుపత్రి ప్రొద్దుటూరు నందు %్రూ% కి వస్తే ఉచిత ము గా అవసరము అయిన వారికీ మందులు, కౌన్సిలింగ్ ఇస్తాము అన్నారు. ప్రతి నెల మూడవ గురువారం దువ్వూరు ఆసుపత్రి కి వస్తాను అని చెప్పారు. ఆ తర్వాత మధ్యాహ్న భోజనం ను డాక్టర్ గారు పరిశీలించి నారు.ఈ కార్యక్రమం లో , డాక్టర్ రోషిణి, పుల్లారెడ్డి పేట ఉన్నత పాఠశాల హెడమాస్టర్ సుబ్బారెడ్డి,సూపెర్వైసోర్స్ రాజగోపాల్, మల్లేశ్వరి, శివగంగరాజు, సి హెచ్ ఓ శ్రావణి, ఆశా కార్యకర్త పద్మావతి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జమ్మలమడుగు బిజెపి కన్వీనర్ కొండయ్య చేసిన వ్యాఖ్యలపై దళిత సంఘాలు ఫైర్



**ఖాజీపేట మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం మండల పరిధిలో బిసి కాలనీ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గున్నం పార్టీ వెంకటరమణ మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణం బిజెపి పార్టీ కన్వీనర్ కొండయ్య రామోజీ ఇమ్మానుయేల్ పై అనుచిత వ్యాక్యాలు చేశారని. ఈ అను చిత వ్యాఖ్యలు చేయడానికి మీకు ఏమైనా హక్కు ఉందా అని ప్రశ్నించారు. ఏదైనా ఉంటే బహిరంగంగా చర్చిద్దాం రండి. రామోజీ ఇమ్మానియేల్ అనే వ్యక్తి నిబద్ధత కలిగిన వ్యక్తి అని హర్షాన్ని వ్యక్తపరిచారు. ఎటువంటి రాజకీయ పార్టీ చెప్పుకుంటా తిరిగేవాడు కాదు. ఇటువంటి నాయకుని పేరు చెప్పుకుంటా తిరి స్తే గేవాడు కాదు. మా దళిత బిడ్డలను ప్రతి ఒక్కరిని కించపరిచి మాట్లాడుతే సహిం చే ప్రసక్తి లేదని మండిపడ్డారు. ప్రశ్నించడం మా హక్కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన ప్రకారం పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప అని ఆయన గుర్తుకు చేశారు. ఇలాంటి వ్యాఖ్యలపై రామోజీ ఇమ్మానియేల్ వర్గం అసలు భయపడదు అంటూ బిజెపి కొండయ్య చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోనీ మా పను చెప్పాలని మండిపడ్డారు. లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రామోజీ ఇమ్మానుయేల్ కి ప్రాణహాని ఉంది ఆయనకు ఏదైనా జరిగితే జమ్మలమడుగు బిజెపి కన్వీనర్ కొండయ్య, ఉపాధ్యాయురాలు శైలజ రెడ్డి, పై చర్యలు తీసుకునేలా చూస్తామని హెచ్చరించారు,


## విద్యార్థులు సెల్ ఫోన్లు వాడరాదు

**- చదువు మీద దృష్టి ఉంచాలి - డాక్టర్ ఎన్. కవితా ప్రసన్న**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు చదువు మీద దృష్టి ఉంచి, కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని మానసిక ఆరోగ్య నిపుణులు డాక్టర్ కవితా ప్రసన్న పేర్కొన్నారు. గురువారం దువ్వూరు మండలం పుల్లారెడ్డి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి నుండి వచ్చిన మానసిక ఆరోగ్య నిపుణులు డాక్టర్ ఎన్. కవితా ప్రసన్న తీవ్ర మైన మానసిక రుగ్మత పైన స్కూల్ పిల్లల కు అవగాహనా కల్పించారు. పిల్లలు చదువు మరియు క్రీడలు, యోగ, ధ్యానంమీద ద్యాస ఉంచాలని, స్కూల్ నుండి ఇంటికి పోయి న తర్వాత టీ వి, సెల్ ఫోన్ నందు యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్, పబ్జి గేమ్స్ చూడకుండా ఉండాలి అని ,ప్రతి ఒక్కరూ ఎనిమిది గంటలు నిద్ర పోవాలి అని తెలియ చేశారు. పరీక్షలు సమయం లో వత్తిడి కి గురికాకుండా పరీక్షలు ఫెయిల్ అయినా ఆత్మ హత్య కు ప్రయత్నం చేయవద్దు,మరల పరీక్ష రాయవచ్చు అని తెలియ చేసారు. తీవ్రమైనమానసిక వత్తిడి అది మెదడు అంతరాయం కలిగిస్తూ జ్ఞాపక శక్తి ని కోల్పోతుంది. దానివల్ల రోజువారి జీవితం కష్టంగా మారుతుంది. ఇది ప్రాణాంతకం కాదు. కానీ ప్రమాదకరమైన ప్రవర్తనకు దారి తీయవచ్చు. మూడింట ఒక వంతు మందిలో లక్షణాలు కాలక్రమేనా తీవ్రమవుతాయి పది శాతం మంది ఆత్మహత్య చేసుకుంటారు. అందువల్ల సక్రమంగా చికిత్స చేయిస్తూ జాగ్రత్తగా కనిపెట్టుకొని ఉండాలి. అటువంటి వాళ్ళు ఎవరైనా ఉంటే సోమవారం, బుధవారం శుక్రవారం జిల్లా ఆసుపత్రి ప్రొద్దుటూరు నందు ఓ. కి వస్తే ఉచితముగా అవసరము అయిన వారికీ మందులు, కౌన్సిలింగ్ ఇస్తాము అన్నారు. ప్రతి నెల మూడవ గురువారం దువ్వూరు ఆసుపత్రి కి వస్తాను అని చెప్పారు. ఆ తర్వాత మధ్యాహ్న భోజనం ను డాక్టర్ గారు పరిశీలించి నారు.ఈ కార్యక్రమం లో , డాక్టర్ రోషిణి, పుల్లారెడ్డి పేట ఉన్నత పాఠశాల హెడమాస్టర్ సుబ్బారెడ్డి, సూపెర్వైసోర్స్ రాజగోపాల్, మల్లేశ్వరి, శివగంగ రాజు, సి హెచ్ ఓ శ్రావణి, ఆశా కార్యకర్త పద్మావతి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నీరు క్లీనింగ్ కు ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటుపై పరిశీలన



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల పురపాలక సంఘ కార్యాలయం పరిధిలో డ్రైనేజీ నీరు క్లీనింగ్ కోసం ఎస్ టి పి ప్లాంట్ ఏర్పాటు కోసం దొండపాడు వంకలో స్థలమును పరిశీలిం చినట్లు తాహ సిల్దార్ శోభన్ బాబు, కమిషనర్ శేషఫణి తెలియ జేశారు. గురువారం మండల సర్వేయర్, పురపాలక సంఘ కార్యాలయం టౌన్ ప్లానింగ్ అధికారుల కలిసి స్థలమును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రగుంట్ల పురపాలక సంఘ కార్యాలయం పరిధిలో డ్రైనేజీ నీటిని దొండపాడు వంక లో మళ్ళించి, అక్కడ ఎస్టిపి ప్లాంటును చేస్తున్నామన్నారు. అందుకోసం ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు 50 సెంట్లు ప్రభుత్వ భూమిని వంకలో గుర్తించామన్నారు. ఎర్రగుంట్ల పురపాలక సంఘ కార్యాలయం పరిధిలో ఉన్న డ్రైనేజీ నీటినంతటిని ఇక్కడికి మళ్ళించి, ఆ నీటిని శుద్ధిచేసి మరళ మొక్కల పెంపకం ఏర్పాటుకు ఉపయోగించు కుంటూమన్నారు. అందుకు ఎస్టిపి ప్లాంట్ ఎర్రగుంట్ల పురపాలక సంఘ కార్యాలయమునకు మంజూరు అయిందన్నారు. త్వరలో స్థలం పరిశీలనకు సంబంధించి పూర్తి నివేదికలను జిల్లా కలెక్టర్, ఆర్డీవోలకు పంపిస్తామన్నారు. అక్కడ నుంచి అనుమతులు వచ్చిన వెంటనే దొండపాడు వంకలో ఎస్ టి పి ప్లాంటును ఏర్పాటు చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల పురపాలక సంఘ కార్యాలయం టౌన్ ప్లానింగ్ అధికారి రమణారెడ్డి, మండల సర్వేయర్ లక్ష్మీ ప్రసన్నలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## తాసిల్దార్ లేక ప్రజలు సమస్యలు తీరక అనే శీర్షిక నేటి దినపత్రిక సూర్య దినపత్రికలో బ్రహ్మంగారిమఠం నూతన తాసిల్దారుగా కార్తీక్ బాధ్యతలు స్వీకరించారు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్:** బ్రహ్మంగారి మఠంలోని తాసిల్దార్ కార్యాల యంలో నూతన తాసిల్దారుగా గురువారం నాడు కె కార్తీక్ బాధ్యతలు ఈయన గతంలో కలెక్టరేట్లోని పి ఓ టి సెక్షన్ లో పదవి బాధ్యతలు నిర్వహించేవారు.ప్రమోషన్ పై బ్రహ్మంగా రిమఠం తాసిల్దార్ గా ఇక్కడికి రావడం జరిగింది. రెగ్యులర్ తాసిల్దార్లేక అని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని నేటి దిన పత్రిక సూర్య లో హాలో దినపత్రికలు రావడం జరిగింది. బాధ్యతలు స్వీకరించకు ముందే శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్నారు వీరికి మఠం సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్ర సాదాలు అందజేశారు.అనంతరం నూతన తాసిల్దార్ కు స్వాగతం పలికి సన్మానించిన డిప్యూటీ తాసిల్దార్ జాన్సన్, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ సాంబశివారెడ్డి. విలేజ్ సర్వేర్ ధర్మ తేజ, రెవెన్యూ సిబ్బంది

# పేద ప్రజల సంక్షేమమే లక్ష్యం

**- టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి**

**- ఇంటింటికీ సుపరిపాలనలో తొలి అడుగు**

**- సమస్యలపై ప్రజల ఆరా**



**వేంపల్లె మేజర్‌న్యూస్:** పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) అన్నారు. గురువారం స్థానిక శ్రీరామనగర్ ప్రాంతంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటింటికీ వెళ్లి టిడిపి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే తమ ప్రాంతంలోని వివిధ సమస్యల పట్ల ప్రజలను అడిగి ఆరాతీసారు. ఏపి సిఎం చంద్రబాబుతోనే ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు. సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుకు రెండు కళ్లు లాంటివని, ఎన్నికల ముందు చెప్పిన హామీలతో పాటు ఇతరత్రా హామీలు నెరవేరుస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం ద్వారా ప్రతి కుటుంబంలో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. గత వైకాపా పాలనలో అన్ని విధాల రాష్ట్రం అదోగతి పట్టిందని, చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం ప్రగతి వైపు నడుస్తోందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఏడాది కూటమి పాలనలో ప్రజలకు సుపరిపాలన అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, నాయకులు గొగుల మల్లికార్జున, వేమాకుమార్, మహమ్మద్, డక్కారమేష్, మడక శ్రీను, యాసిన్, తక్కెల షరీఫ్, మారుతి, జనసేన నాయకుడు రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని వాహనాదారులకు చర్యలు తప్పవు ఎస్సై ఎల్ తిమోతి



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు, కలసపాడు మండలంలోని గురువారం శంఖవరం దగ్గర కలసపాడు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎల్. తిమోతి ఆధ్వర్యంలో వాహనలు తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా యస్.ఐ. తిమోతి, మాట్లా డుతూ వాహనదారులు జాగ్రత్తలు పాటించకపోతే కఠిన చర్యలు తీసు కుంటామని వాహనములకు సంబంధిత పత్రాలు అడిగినప్పుడు చూపించాలి. త్రిబుల్ డ్రైవింగ్ మద్యం సేవించి వాహనం నడపడం లాంటి క్రియలు పాల్పడితే సహించేది లేదని ఆయన వాహనదారులను హెచ్చ రించారు వాహనాలకు సరైన పత్రాలు లేని వాటికి జరిమానా విధించారు ఈ సందర్భంగా పోలీసు వారి నిబంధనలను పాటించ కుండా హెల్మెట్ లేకపోయినా మైనర్ యువకులు వాహనాలు నడిపిన ప్రభుత్వ నిబంధనలను పాటించకపోయినా అతిక్రమించి నట్లయితే వాహనాలను సీజ్ చేయడంజరుగు తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రజలందరికీ సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే కూటమి ప్రభుత్వ ద్యేయం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రజలందరికీ సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే కూటమి ప్రభుత్వ ద్యేయమని మాజీ కౌన్సిలర్ కాకుమాని ఆనంద్ తెలిపారు. గురువారం నియోజకవర్గ శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆదేశాల మేరకు నాలుగో వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజల అభిప్రాయాలను సేకరించి మై టీడీపీ యాప్ లో పొందుపరిచారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు పెంచిన ఫించన్లు, అర్హులకు తల్లికి వందనం, 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. వీటితో పాటు ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ టిడిపి నాయకులు ధనుంజయ రెడ్డి, కాకుమాని హరీష్ , ఆటో ప్రసాద్ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కార దిశగా ప్రజా దర్బార్

**ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి**



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రతి గురువారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు, సమస్యలు పరిష్కరించుకోవాలని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి సమస్యల బాధితులకు సూచించారు. ద్వారకా నగర్ లోని ఆమె ఆమె నివాసంలో గురువారం ప్రజా దర్బార్ నిర్వహించగా, సమస్యల బాధితులు ఎమ్మెల్యేకు, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డికి వినతులు సమర్పించి, సమస్యలు పరిష్కరించాలని కోరారు. అత్యవసర సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు వారు ఆదేశించారు. వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మాధవి

# జోరుగా ఇసుక అక్రమ రవాణా..

## ఇసుకాసురులకు వరంగా ఉచిత ఇసుక పాలసీ పట్టించుకోని అధికారులు..

**చెన్నూరు మేజర్‌న్యూస్:** చెన్నూరు మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంది.సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు ధనార్జనే ధ్యేయంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక దందా కొనసాగిస్తున్నారు.ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా ఇసుక అందించాలనే లక్ష్యంతో ప్రవేశ పెట్టిన ఇసుక పాలసీ ఇసుకాసురలకు వరంగా మారడంతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డూ అదుపు లేకుండా పోవడంతో మండలంలోని పెన్నా నదిలో నుంచి పెద్ద మొత్తంలో ఇసుకను తవ్వి కడప పట్టణ పరిసర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.నిత్యం వ్యాపారులకు ఇసుక దందా కాసుల వర్షం కురిపిస్తోంది. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నా అధికారులు చట్ట ప్రకారం వాహనాలను జప్తు చేయడంతో పాటు జరిమానా విధించాలి.కానీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసే నాథులే కరువయ్యారని ప్రజల నుంచి విమర్శలు వినపడుతున్నాయి .ఈ అక్రమ వ్యాపారంలో కొందరు రాటుదేలి ఈ వ్యాపారాన్ని ఉపాధిగా చేసుకొని దర్జాగా సాగిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.చెన్నూరు బ్రిడ్జి సమీపంలో ఇసుక తవ్వకాలు చేయకూడదు అనే నిబంధనలు ఉన్న అవేమి పట్టించుకోకుండా వంతెన సమీపంలో ఇసుక తవ్వి నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు తరలిస్తున్నా అధికారులు పట్టించుకోలేదనే వంతెన కిందనే ఇసుక తవ్వుతుండడంతో కోట్లాది రూపాయలతో నిర్మించిన వంతెనలకు



ప్రమాదం సంబవించే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇసుక రవాణా పై ఇటీవల జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు సైతం అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యం.మరి సామాన్యులు కూడా ఎటువంటి నిబంధనలు పాటించకుండా ప్రకృతి పరంగా లభించే ఇసుకను పొందేందుకు ఒప్పుకొని అధికారులు ఇలాంటి అక్రమ రవాణాలను చేస్తున్న వారి పై మాత్రం ఎందుకు చర్యలు తీసుకోలేదని చర్చించుకుంటున్నారు.మరి సామాన్యులకు కనిపిస్తున్న ఈ అక్రమ రవాణా అధికారులకు ఎందుకు కనిపించడం లేదో అర్థం కానీ పరిస్థితి.బహుశా అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగుతున్నారా మామూళ్ల మత్తులో తూగుతున్నారని విమర్శలు వినిపిసున్నాయి. కొందరు పోలీసులు ఇసుకాసురులతో అర్ధరాత్రి సమయంలో చెట్టపట్టాలు వేసుకుని తిరుగుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులకు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వెయ్యాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఒప్పంద అధ్యాపకుల రెన్యువల్స్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఒప్పంద అధ్యాపకుల రెన్యువల్స్ కొరకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు.. కడప ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కళాశాల విద్యాశాఖ కమీషనర్ వారి ఉత్తర్వుల మేరకు 2024-25 విద్యా సంవత్సరం లో ఏప్రిల్ 30 వ తేదీ (30.04. 2024) వరకు సర్వీసులో ఉన్న, అర్హులైన వై.యస్.ఆర్ కడప జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేసిన ఒప్పంద అధ్యాపకులు 2025-26 విద్యా సంవత్సరానికి వారి రెన్యువల్స్ కొరకు ఈ నెల 19 వ తేదీ లోపు వారు పనిచేస్తున్న, సంబంధిత కళాశాలల్లోని ప్రిన్సిపాళ్ళకు దరఖాస్తు చేసుకోవలసిందిగా ఆయన తెలిపారు. దరఖాస్తుతో పాటు సంబంధిత సర్టిఫికేట్లు, ఎస్ ఎస్ సి ధ్రువీకరణ పత్రము జత చేయవలసిందిగా ఆయన ఆ ప్రకటనలో కోరారు.

# నగరాన్ని సుందరంగా నిర్మిస్తాం

**కడప ఎడ్యుకేషన్ మెజర్మెంట్స్ మేజర్‌న్యూస్:** అక్కాయపల్లి దర్గా మిట్ట 46 వ డివిజన్ లో 15 th ఫైనాన్స్ గ్రాంట్ రోడ్డు కాలువల నిర్మాణం పనులు ప్రారంభించిన మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి, మాజీ డిప్యూటీ సిఎం అంజాద్ భాషా, 46 డివిజన్ కార్పొరేటర్ శ్రీదేవి లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరాన్ని అన్ని విధాలుగా డివిజన్లోని సుందరీకరణం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగ



మల్లారెడ్డి కృష్ణారెడ్డి లింగారెడ్డి, వీరారెడ్డి, రామలింగా రెడ్డి సుబ్బారెడ్డి,కార్పొరేటర్లు, మహిళా నాయకులు టిపి. సుబ్బమ్మ, నారాయణమ్మ, సుజిత, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆఫీస్ వద్ద రిలే దీక్ష 4వ రోజు

## కలెక్టర్ గారు మాకు న్యాయం చేసి మా మొర ఆలకించు....

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగిపోగు నారాయణ, మహబూబ్ బాషా కలెక్టర్ కార్యాలయం ఎదుట 4వ రోజు రిలే నిరాహార దీక్ష చేయడం గురించి సర్వే నెంబర్ 25లో 11.44 సెంట్లు,పైకి,1.40 సెంట్లు, 41సర్వే నెం. లో 4.20 పైకి 3.69 సెంట్లు సర్వే నెంబర్ 44 లో 4.00 ఎకరాల భూమి సర్వే కొలతలు వేసి మండల అధికారులు అప్పగించలేదని ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగిపోగు నారాయణ, మహబూబ్ బాషా లు రిలే నిరాహార దీక్ష 4వ రోజు చేయడం జరిగిందన్నారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశి నాయన మండలం, మూలపల్లి గ్రామం కు చెందిన టి. మహబూబ్ బాషా చెందిన భూమిని సర్వేర్ తో కొలతలు వేసి అప్పగించుట పైన తెలిపిన సర్వే నెంబర్ల లో ఉన్న భూమిని షరీఫ్, మొహిదీన్ షాబ్ వారి బంధువులు మా భూమి సర్వే చేసి రాళ్లు నాటిన భూమిలో మరల వారు పీకేసి దౌర్జన్యంగా దొంగ పత్రాలు సృష్టించి సర్వే చేయకుండా నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారిపై కేసు నమోదు చేయమని పోలీస్ స్టేషన్కు వెళితే అక్కడ మమ్మల్ని నాన్న దుర్భాషలాడి పోలీసులు వేధిస్తున్నారని, నాకే నాలుగు రోజులు జరుగుతున్న నిరాహార దీక్ష అధికారులు ఏమి స్పందించకపోవడంతో మహబూబ్బాషా భార్య మనస్థాపకు గురై



బాధను వ్యక్తం చేశారు. ఈ విషయంపై అధికారులు ఏమి చేయకపోతే ఆత్మహత్యకు పాల్పడుతానని తెలిపారు. ఈ విషయంపై మాకు న్యాయం చేసి మా భూమి మాకు దక్కేదట్లు చూడాలని అధికారం కోరారు.ఎసై, డిప్యూటీ ఎమ్మార్వో, సచివాలయం సర్వే ల వారిపై చర్యలు తీసుకొని ఎడల రాష్ట్రమంతా ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు డబ్ల్యూ రాము తదితరులు పాల్గొన్నారు.

# సోయాబీన్ విత్తనాలు పంపిణీ కార్యక్రమం



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వం మరియు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం సోయాబీన్ విత్తనాలు పంపిణీ కార్యక్రమం సింహాద్రిపురం మండలం సుంకేసుల గ్రామం ఆర్ఎస్ సెంటర్ నందు జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ శాఖ ఆత్మ మరియు హార్టికల్చర్ వారి ఆధ్వర్యంలో అర్హులైన రైతులకు నాణ్యమైన సోయా విత్తనములు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఏవో కళ్యాణ్ కుమార్ మరియు రాష్ట్ర మార్కుఫెడ్ డైరెక్టర్ మరియు బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి, జిల్లా కిషన్ మోర్చా రమణారెడ్డి మండల బిజెపి అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి మీసేవ లక్ష్మీనారాయణ రెడ్డి మరియు ముద్దనూరు ఎఫ్ పి ఓ చైర్మన్ గురు ప్రసాద్ , రావుల కొలను సుంకేసుల లోమడ గ్రామాల రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది

# ప్లాస్టిక్ వస్తువులను వాడటం నిషేధించలి

## ముమ్మరంగా హోటలు తనిఖీ



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపల్ కమిషనర్ డి.రాముడు ఆదేశానుసారం గురువారం వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు పట్టణంలోని పలు షాపులు హోటల్ యందు తనిఖీ చేసి ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను మరియు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు.పులివెందుల పురపాలక సంఘం నందు ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులను వాడటం నిషేధించడమైనదని కావున కిరాణా షాపులు యందు హోటల్స్ నందు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులను వాడరాదన్నారు.ప్రజలు కూడా జూట్ బ్యాగులను,గుడ్డ సంచులను వాడి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వాటర్ డిస్పెన్సర్ వితరణ



**చెన్నూరు మేజర్‌న్యూస్:** చెన్నూరు మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొక్కరాయపల్లిలో ఎల్ఎఫ్ఎం ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేసిన చందా హేమలత ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీలలో భాగంగా కడప ఎన్జీవో కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు బదిలీ అవడంతో ఆమె మండలంలో పని చేసినందుకు గుర్తుగా మండల విద్యాశాఖ కార్యాలయానికి వాటర్ డిస్పెన్సర్ వితరణ చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ గంగిరెడ్డి వాటర్ డిస్పెన్సర్ వితరణ చేసిన హెచ్ ఎం హేమలతను అభినందించారు. అలాగే మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది హేమలత, రామ చంద్రయ్యలకు కృత్జతలు తెలిపారు.

# బాబు షూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ విడుదల ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం లో చిత్త కల్యాణ మండపంలో ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా పాల్గొని "బాబు షూరిటీ – మోసం గ్యారంటీ" క్యూఆర్ కోడ్ ను విడుదల చేసిన ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ దేవసాని ఆదిత్య రెడ్డి కలసపాడు మండలం విస్తృత స్థాయి సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో డీసీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ , సుధమ్మ , ఆదిత్య రెడ్డి వారు మాట్లాడుతూ.. ప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వానికి ప్రజలు ప్రశ్నలు అడగాల్సిన సమయం ఆసన్నమైంది. తాము ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో ప్రజలముందు స్వయంగా సమాధానం చెప్పాల్సిన అవసరం టీడీపీ నాయకులకు ఉంది. అనిఒకవైపు "తల్లికి వందనం", ఉచిత గ్యాస్ వంటి హామీలు ఇప్పటికీ పూర్తిగా అమలుకాకుండా ఉండగా, మరోవైపు ప్రతి రైతుకు రూ.20,000 చొప్పున ఇవ్వాలన్న ప్రకటన కూడా వాయిదాల మీదే ఉంది. రెండో సంవత్సరం ప్రారంభమైనా, ఖరీఫ్ సీజన్ నడుస్తున్నా ఒక్క పైసా కూడా విడుదల కాలేదు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక, రైతులు నిరాశలో మునిగిపోతున్నారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగ నియామకాలు, ఇతర కీలక హామీలు కూడా అలానే పక్కన పడేశారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు లేకుండా గ్రామాల్లోకి వెళ్లితే, చంద్రబాబు పాలన గురించి ప్రజలే ప్రత్యక్షంగా చెబుతారు. అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ సుదర్శన్, మండల వైసీపీ నాయకులు గురువిరెడ్డి, నారాయణ, రాజుపాలెం సర్పంచ్ సుధా రామకృష్ణారెడ్డి, జిల్లా సెక్రెటరీ యాక్టివేట్ కన్వీనర్ చిత్తా రాజశేఖర్ రెడ్డి, మాజీ టూరిజం డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి, జె. సింగరయ్య. వావిళ్ళ గురవయ్య, వెంకటరామిరెడ్డి మండల ఉపాధ్యక్షుడు అన్నా రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, నూరు షరీఫ్ మండలంలోని వైయస్సార్ పార్టీ సర్పంచులు ఎం పీటీసీలు వైయస్సార్ , పార్టీ నాయకులు అభిమానులు ప్రజాప్రతినిధులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## మానవత ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

### మానవత ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి

**వేంపల్లె మేజర్‌న్యూస్:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి వెల్లడించారు. ఈనెల 20, ఆదివారం ఉదయం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తిరుపతి వారి సౌజన్యంతో కీళ్లు, ఎముకలు, నరాలు, ఊపిరి తిత్తులు, చెవి, ముక్కు, టైఫాయిడ్, మలేరియా స్త్రీ సంబంధిత వ్యాధులు, యూరాలజీ తదితర సంబంధిత ఆరోగ్య సమస్యలపై ఉచితంగా వైద్య సేవలు అందించనున్నట్లు చెప్పారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వైద్య శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ విషయాన్ని గమనించి సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మరిన్ని వివరాలకు 9494577620, 9502485242 నెంబర్ లకు సంప్రదించాలని కోరారు.

## విద్యార్థుల సమస్యల తీర్చండి నూతన తాసిల్దార్ కు సిపిఎం విన్నపం



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్:** నూతన తాసిల్దార్ కార్తీక్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ అనం తరము ఆయన మండలం లో ఉండే సమస్య లను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు . అలాగే ప్రస్తుతం విద్యార్థులకు కుల ధ్రువీకరణ, ఆదాయ పత్రము ను విద్యార్థులకు ఇబ్బంది లేకుండా త్వరగా చేయాలని ఆయన తెలియ జేశారు.

## ఆదివారం ఆర్యవైశ్య సభ 135వ వార్షిక సమావేశం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఆర్యవైశ్య సభ 135వ వార్షిక సర్వసభ్య సమావేశం ఈ నెల 27వ తేదీ ఆదివారం స్థానిక మెయిన్ బజార్ లోని శ్రీవాసవీ మత్కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయం (అమ్మవారిశాల)లో నిర్వహిస్తున్నామని సభ ప్రొద్దుటూరు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుశెట్టి రామ్మోహన్ రావు, మురికి నాగేశ్వరరావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అజెండా లో పేర్కొన్న అంశాలపై ప్రధానంగా చర్చ సాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులతో పాటు 18 సంవత్సరాలు నిండిన ఆర్యవైశ్య కులబాంధవులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు ..!

## బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్..

**బద్వేల్ (కాశి నాయన )మేజర్‌న్యూస్..** బద్వేల్ నియోజకవర్గం లోని కాశి నాయన మండల పరిధిలోనినాయన పల్లె గ్రామ సమీపంలోని ప్రభుత్వ అటవీ కొండల ప్రాంతానికి చెందినభూమిని ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ తెలిపారు. నాయన పల్లి గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములను గురువారము బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి ప్రాంతాన్ని విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశి నాయన మండలం నాయన పల్లి గ్రామ పొలం సర్వేనెంబర్ 129 /1 లో 319 ఎకరాల69 సెంట్లు. సర్వేనెంబర్ 130లో 162 ఎకరాల 9సెంట్లు అదేవిధంగా 20017 /%వా% లో 856 ఎకరాలు విస్తీర్ణం గల స్థలము కొండ పోరంబోకు అదేవిధంగా అడవికి సంబంధించిన ఆనందంగా ఉన్నదని జిల్లా కలెక్టర్ ఆ దేశాల మేరకు ఈ సర్వే నెంబర్లకు సంబంధించిన భూములలో ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని



ఆయన హెచ్చరించారు. స్థలము ఆక్రమణ గురికాకుండా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆ ప్రాంతంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు వీఆర్వో సర్వేయర్ వీఆర్ఏ లు తదితరులు పాల్గొన్నారు.

# కని విని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తా

## వైసీపీ నుండి టిడిపిలో చేరికల కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

**కడప రూరల్ మేజర్‌న్యూస్:** కని, విని ఎరుగని రీతిలో ఎవ్వరు చెయ్యని విధంగా కాలనీని అభివృద్ధి చేసి చూపిస్తానని టిడిపి రాష్ట్ర పొలిటి బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రెండవ డివిజన్, వైయస్సార్ కాలనీలో గురువారం వైసీపీ నుండి ఆ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు టిడిపిలోకి 200 మంది చేరగా, వారిని ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసరెడ్డ వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వేదికపై శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తాము ఇక్కడి ప్రజా సమస్యలు ప్రత్యక్షంగా చూసామని, ఇక్కడి ప్రజలు సమస్యలు తమకు వివరించడం గుర్తుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో పాలకులు ఏమి చేశారని, గెలిచి ఈ ప్రాంతం పై కన్నెత్తి చూడలేదని, వారు అభివృద్ధి చెంది, సమస్యలను మరింత జటిలంగా మార్చారని, ఎక్కడ అభివృద్ధి అని ఆయన ప్రశ్నించారు. ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని చెప్పారు. ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ పెంచి ఇవ్వలేదా, ఉచిత గ్యాస్ సిలిండర్లు పైసా ఖర్చు లేకుండా ఇంటికే చేరుతుందా, తల్లికి వందనం ద్వారా ప్రతి కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్న అందరికీ తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేయలేదా, ప్రజా సంక్షేమ పాలన అంటే, ఇదేనని చెప్పారు, త్వరలో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమలవుతుందని, ఒక్కొక్కటిగా ఇచ్చిన హామీలన్నీ కూతమి ప్రభుత్వం నెరవేర్చి తీరుతోందని, బల్ల గుద్ది చెప్పారు. సచివాలయ సిబ్బంది కార్పొరేటర్లకు తొత్తులుగా వ్యవహరిస్తే సహించే ప్రసక్తే లేదని ఆమె రేషన్ కార్డు అడిగితే కార్పొరేటర్ ఇంటికి



పొమ్మని చెప్పడం ఏమిటన్నారు. వైయస్సార్ కాలనీలో స్థలాలు ఆ పార్టీకి చెందిన వారే కబ్జా చేశారని, ఇంతటి దౌర్భాగ్యం తాను ముందు ఎప్పుడూ చూడలేదని అన్నారు. ముందుగా డివిజన్ కు చేరుకున్న ఎమ్మెల్యేకు, శ్రీనివాసరెడ్డికి స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

# మంచి ఆహారపు అలవాట్లను అలవర్చు కొంటే ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు..!

## తొట్టిగారి పల్లె వైద్యాధికారి వినయ్ కుమార్...

**బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్.** మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకొని, ఆరోగ్యాన్ని కాపాడుకోని రక్షించుకోవచ్చు అనితొట్టిగారి పల్లె వైద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలంలోని నంది పల్లెలో గురువారము జాతీయ డెంగ్యూ మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూవిద్యార్థులు పోషక విలువలు. పీచు పదార్థాలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలని అలా కాకుండా కూల్ డ్రింక్స్ కి బదులు, మజ్జిగ, టెంకాయ నీళ్లు, చిక్కీలు, పాలు గుడ్లు, ఆకుకూరలు, పండ్లపదార్థాలను తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు రాకుండా ఆనందంగా జీవిస్తారన్నారు. మనము నివసించే గృహాల చుట్టూ పరిసరాలనుఆశుభ్రంగా ఉంచుకోవడంవల్ల వచ్చు అనగా అనారోగ్య సమస్యలు వస్తాయి అన్నారు, పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంటే కలిగే మంచి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని దోమకాటు ప్రమాదమైనదని, దోమలను అంతమొందించడమే పరిష్కారం అన్నారు. సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి మాట్లాడుతూ, జ్వరాలు వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.



దోమ గాడి వల్ల మలేరియా డెంగు లాంటి ప్రమాదకరమైన జబ్బులు వస్తాయి కాబట్టి వీటిచికిత్స కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని మందులను అందుబాటులో ఉంచిందన్నారు వీడిని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పరీక్షలు చేసి మందులను అందజేస్తారన్నారు .ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు చేయించుకోవాలని, ఇంటి వద్ద కాన్పులు అయితే ప్రమాదకరమన్నారు. అత్యవసర సమయములలో 108 ప్రభుత్వ వాహనాన్ని ఉపయోగించుకొని ఆసుపత్రులకు వెళ్లి చికిత్సలు చేయించుకోవాల న్నారు. ఈ కార్యక్ర మంలో సూపర్వైజర్ వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్ జనార్దన్ రావు, సిహెచ్ఓ జోష్నా, ఏఎన్ఎంలు నాగమ్మ, రాములమ్మ, ఆశాలు విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిపిఐ విరాళాలు సేకరణ

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** ఈనెల 22 23 24 వ తేదీలలో కడప జిల్లా బద్వేల్ పట్టణం లో సిపిఐ 25వ మహాసభలు జరుగుతాయని పోరుమామిళ్ల మండలంలోని ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలోని ప్రతి షాపు యజమానుల వద్దకు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో విరాళాలు సేకరించడం జరిగింది. మండల, పట్టణ ప్రజలు సిపిఐ ఎర్రజెండా బిడ్డలను ఆదరించి పట్టణంలో 8256/- రూపాయలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి మండల సమితి విప్లవ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బద్వేల్ పట్టణంలో జరుగు కోలాటం, రకరకాల వేషధారణలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, అభిమానులు, కళాకారులు, కార్మికులు, అధిక సంఖ్యలో జిల్లా ప్రజలు, పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలందరూ హాజరు కానున్నారని, ఈ మహాసభల



విజయవంతానికి ఆదరించిన మండల పట్టణ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కోడూరు కేశవ, కలసపాడు మండల కార్యదర్శి గుడిమే సునీల్, సనమాల చెన్నయ్య వీరయ్య , శాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు, విశ్వాసమ్మ, బాలమ్మ, షాహిదా, శ్రీనివాసులు, విష్ణు, రామ సుబ్బయ్య, వెంగయ్య, మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఛలో డిల్లీ కి బయలుదేరిన డివైఎఫ్ఐ నాయకులు.



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** విభజన హామీలు అమలు చేయాలని కోరుతూ కడప ఉక్కు పరిశ్రమ నిర్మించాలని,రాయలసీమకు ప్యాకేజీ వంటి డిమాండ్లతో 18 న డిల్లీ లో జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాకు కడప నాయకత్వం వెళ్లడం జరిగిందని డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి విభజన హామీలు మరచినదని అన్నారు.ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చిన హామీలను విస్మరించింది అన్నారు.కడప ఉక్కు కు నిధులు లేవు,వెనుకబడిన రాయలసీమ కు ప్యాకేజీ లేదు,ఉపాధి పరిశ్రమల ఏర్పాటు లేదు,ఇవి చేయలేదు అన్నారు.పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తున్నారు అన్నారు.కేంద్రం ఆంధ్రప్రదేశ్ కు,రాయలసీమకు చేసిన మోసాన్ని ఎండగడుతూ జులై 18 న డిల్లీ లో జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే ఆదిల్,జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్,నాయకులు సురేంద్ర పాల్గొన్నారు.

# వాతావరణ మార్పుల సమయం.... జాగ్రత్తలు తప్పనిసరి...

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జులై, ఆగష్టు నెలలో వాతావరణ మార్పుల కారణంగా వడగాలులు, తుఫానులు వంటి విపత్తులు సంభవించే అవకాశం ఉంది. కాబట్టి, వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. వేడి నుండి రక్షణ, నీటి సరఫరాను జాగ్రత్తగా చూసుకోవడం, అత్యవసర పరిస్థితుల కోసం సిద్ధంగా ఉండటం ముఖ్యం.



## జాగ్రత్తలు:

### వాతావరణ సూచనలను గమనించండి:

స్థానిక వార్తలు లేదా వాతావరణ వెబ్‌సైట్‌లు, యాప్‌ల ద్వారా వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండండి.

### వేడి నుండి రక్షణ:

వడగాలులు వీస్తున్నప్పుడు, ఇంట్లోనే ఉండటం, తగినంత నీరు త్రాగడం, సూర్యరశ్మి నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడం ముఖ్యం.

### తుఫానుల నుండి రక్షణ:

ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు, చెట్ల కింద, బహిరంగ ప్రదేశాలలో ఉండకుండా సురక్షితమైన ప్రదేశాలలో ఆశ్రయం పొందండి. విద్యుత్ ఉపకరణాలను స్విచ్ ఆఫ్ చేసి, వరదలు వచ్చే అవకాశం ఉన్న ప్రాంతాలను నివారించండి.

### నీటి సరఫరాను జాగ్రత్తగా చూసుకోండి:

వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉంది, కాబట్టి నీటిని పొదుపుగా వాడండి, అవసరమైతే నిల్వ చేసుకోండి.

### అత్యవసర పరిస్థితుల కోసం సిద్ధంగా ఉండండి:

అవసరమైన ఆహారం, నీరు, మందులు, టార్చ్ లైట్లు, బ్యాటరీలు వంటి వాటిని సిద్ధంగా ఉంచుకోండి. వృద్ధులు, చిన్నపిల్లల విషయంలో వృద్ధులు, చిన్న పిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారు, జంతువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి.

### బయట తిరిగేటప్పుడు జాగ్రత్త:

వేడిగాలులు వీచేటప్పుడు, ఒంటిపై ఎక్కువ వేడి తగలకుండా చూసుకోవాలి. తగినంత నీరు త్రాగాలి మరియు సన్‌స్క్రీన్ రాసుకోవాలి.

### వర్షంతో జాగ్రత్త:

వర్షం పడేటప్పుడు, వీలైనంత వరకు ఇంట్లోనే ఉండడం మంచిది. ఒకవేళ బయటకు వెళ్లాల్సి వస్తే, గొడుగు లేదా రెయిన్‌కోట్ ఉపయోగించాలి. రోడ్లపై నీరు నిలిచి ఉంటే, వాటిని దాటేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి.

### విద్యుత్ షాక్ నుండి జాగ్రత్త:

ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు, విద్యుత్ ఉపకరణాలకు దూరంగా ఉండాలి.

### శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం:

వేడిగాలులు వీచేటప్పుడు, చల్లని నీటితో స్నానం చేయడం లేదా చల్లని ప్రదేశాలలో ఉండడం మంచిది.

### అనారోగ్యానికి గురి అయితే జాగ్రత్త:

జ్వరం, జలుబు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు వస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

### అదనపు సూచనలు:

వేడి వాతావరణంలో, తేలికైన, వదులుగా ఉండే దుస్తులను ధరించడం మంచిది.ఎక్కువగా నీరు త్రాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది.సూర్యుని నుండి రక్షణ కోసం సన్‌స్క్రీన్, టోపీ, సన్ గ్లాసెస్ ఉపయోగించండి. తుఫానులు సంభవించే అవకాశం ఉన్నప్పుడు, బయటకు వెళ్లడం మానుకోండి.

# షుగర్ కంట్రోల్ కావటం లేదా?

## అయితే వీటిన్నిట్రై చేసి చూడండి!



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :**ప్రస్తుతం మన సమాజాన్ని పట్టిపీడిస్తున్న అతిపెద్ద దేశవ్యాప్తంగానే కాదు ప్రపంచవ్యాప్తంగానూ డయాబెటిస్ బాధితులు రోజురోజుకి పెరిగిపోతు న్నారు. ఏ ఇంట్లో చూసినా షుగర్ పేషెం ట్స్ ఉంటున్న పరిస్థితి ఉంది. టైప్ 2 డయాబెటిస్ ఇప్పుడు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరిని ఇబ్బంది పెడు తోంది. మన ఆహారపు అలవాట్లు, మన జీవనశైలి, విపరీతంగా పెరిగిన పనిఒత్తిడి వంటి కారణాలు మనలను టైప్ 2 డయా బెటిస్ బారిన పడేలా చేస్తున్నాయి. ఇక డయాబెటిస్ బారిన పడిన వారికి చాలా మందికి బ్లడ్ షుగర్ ను కంట్రోల్ చేయ డం పెద్ద కష్టంగా మారుతుంది. అయితే మధుమేహాన్ని అదుపు చేయడం కోసం మందులు, ఇన్సులిన్ వాడుతున్న వారు మధుమేహం కంట్రోల్ కావడం లేదని ఆందోళన చెందే బదులు వ్యక్తిగతంగా తీసుకోవలసిన కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మంచిది. ఏపీలోని దర్శి ప్రాంతానికి కొత్తగా రైల్వేస్టేషన్.. టైప్ 2 డయాబెటిస్ తో బాధపడుతున్న వారు ప్రతిరోజు భోజనం చేసిన తరువాత దాల్చిన చెక్క పొడిని నీళ్లలో కలిపి తీసుకోవాలి. ఇలా తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులోకి వస్తాయి. రక్తంలో చక్కెర అదుపులోకి రావాలంటే ఆహారంలో తృణధాన్యాలను భాగం చేసుకోవాలి. తృణధాన్యాలు తినేవారు, బ్రౌన్ రైస్, ఓట్స్, బార్లీ వంటివి తినేవారు బ్లడ్ షుగర్ ను కంట్రోల్ చేసుకోగలుగుతారు. తాజా ఆకుకూరల్లో ముఖ్యంగా పాలకూర, బచ్చలి కూర, మెంతికూర, గోంగూర వంటివి తరచూ తీసుకుంటూ ఉండాలి. వీటిని తినడం వల్ల షుగర్ కంట్రోల్ అవుతుంది. మునగాకులో హైపర్ గ్లైసిమిక్స్ పై పోరాడే గుణాలు ఉంటాయి. కనుక షుగర్ కంట్రోల్ కావాలంటే మునగాకు ని ఆహారంలో భాగం చేసుకోవాలి. కాకరకాయల రసాన్ని కానీ, కాకరకాయల కూరను కానీ ఆహారంలో భాగంగా చేసుకుంటే చక్కెర స్థాయిలు తగ్గుతాయి. ఉసిరి జ్యూస్ లేదా ఉసిరి పొడిని నిత్యం తీసుకోవడం వల్ల కూడా చక్కెర స్థాయిలు తగ్గుతాయి. పసుపుని ప్రతిరోజు ఆహారంలో భాగంగా చేసుకుంటే అది మన శరీరంలోని ఇన్సులిన్ స్థాయిలను పెంచి, షుగర్ ని తగిస్తుంది. ఇక మెంతులను మన ఆహారంలో భాగంగా చేసుకుంటే మధుమేప అవుతుంది. మెంతులను నీళ్లలో నానపెట్టి రాత్రంతా ఉంచి తెల్లవా ఆ నీటిని తాగడం వల్ల షుగర్ కంట్రోల్ లోకి వస్తుంది. మందులు కాదు వీటిని ట్రై చేసి షుగర్ కు చెక్ పెట్టండి అని పరిశోధకులు తెలుపుతున్నారు.

# సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం....

## అధికారులందరూ హాజరు కావాలి.... ఎం.పీ.డీ.వో. జగన్మోహన్ రెడ్డి.

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్:** శుక్రవారం ఉదయం 10 గంటలకు పెండ్లిమర్రి పరిధిలోని చెర్లోపల్లి,పగడాల పల్లి గ్రామం నందు తొలి అడుగు కార్యక్రమానికి గౌరవ కమలాపురం శాసనసభ్యులు వస్తున్నందున ఉదయం 9:30 నిమిషాలకు మండల అధికారులు తప్పక హాజరుకావాలని ,ఇక ముఖ్య విషయం ఏమిటంటే కార్యక్రమం పూర్తి అయినంత వరకు ఉండి వెళ్ళాలని అధికారులు ఎవరూ మధ్యలో వెళ్ళి పోకూడదని,అలాగే అధికారులు కార్యక్రమానికి హాజరయ్యేటప్పుడు తమ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని మూడు కాపీలు తీసుకుని రావలసిందిగా కోరారు..

# నాసిరకంగా బ్రిడ్జి పనులు పట్టించుకోని ఆ శాఖ అధికారులు..!

## సమీపంలోని లభించే ముడి సరుకులు కొనుగోలు చేసి నిర్మాణాలు చేపట్టవచ్చు..
## అసిస్టెంట్ ఇంజనీర్ నారాయణరెడ్డి వివరణ ఇచ్చారన్నారు..!





**బద్వేల్ (కాశి నాయన)మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలంలోని ఉప్పలూరు పిట్టికుంట రెండు గ్రామాలకు వారధిగా రాష్ట్ర ఉన్నదా అధికారుల ఆదేశాల మేరకు వంతెన నిర్మాణం జరుగుతుంది, ఈ వంతెన నిర్మాణం నాసిరకంగా ఉందని జనసేన పార్టీ దృష్టికి రావడంతో గురువారం జనసేన పార్టీ బద్వేల్ ఇంచార్జ్ బసివి రమేష్ పార్టీ కార్యకర్తలు బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించగా అధికారుల అండదండలతో కాంట్రాక్టర్ ఇష్టానుసారముగా నాసిరకం ఇసుక కంకర కడ్డీలు వాడుతున్నట్లు తేటతెల్లమైందన్నారు. ఇక్కడ పరిస్థితులు పరిశీలించగా అధికారుల పర్యవేక్షణ లేకుండా వంతెన నిర్మాణం నాశిరకం చేయడం దారుణం ఈ నిర్మాణంలో వాడే మెటీరియల్ నాశిరకం ఇసుక నాసిరకం కంకరతో సహా వంట రఘు నిర్మాణానికి చేపట్టే ఇనుప కడ్డీలు నాణ్యత లేకుండా వాడటం కళ్లారా చూసి ఆయన ఆశ్చర్యపోయారు, నిర్మాణం విషయంపై కాంట్రాక్టర్ రామ్మోహన్ రెడ్డిని ఎ ఇ నారాయణరెడ్డిని నాశరకంగా నిర్మాణం చేపడుతున్నారని ప్రశ్నించగా ఏ రకమైన కడ్డీలు వాడవచ్చునని అదేవిధంగా సమీపంలో దొరికే ఏఇసుకైనా, కంకర్ అయినా నిర్మాణానికి వాడొచ్చని వివరణ ఇచ్చారు దీంతో జనసేన బద్వేల్ ఇంచార్జి రమేష్ మీడియా ముఖంగా వాళ్ళు చెప్పిన అంశాలను తెలియజేసి జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులకు తెలియజేసి పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి నాసిరకం నిర్మాణంపై అధికారుల దృష్టి తీసుకెళ్తామని తెలియజేశారు ,ఈ కార్యక్రమంలో బద్వేల్ జనసేన ఇంచార్జి రమేష్ తో పాటు నంద కిషోర్, జనసేన పార్టీ కాశినాయన మండల అధ్యక్షులు పుల్లూరు ఖలీల్ భాషా, రామ్మోహన్, సురేంద్ర, సిద్దయ్య వీరితో పాటు పోరుమామిళ్ల మండల నాయకులు శీలంశెట్టి లక్ష్మయ్య, నగిరి రమణయ్య, కోటపాటి వెంకటేష్, మనోహర్, తమ్మిశెట్టి రమణయ్య, శ్రీకాంత్, మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒప్పంద అధ్యాపకుల రెన్యువల్స్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

### కడప ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.రవీంద్రనాథ్

కడప, **మేజర్‌న్యూస్:** : జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఒప్పంద అధ్యాపకుల రెన్యువల్స్ కొరకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు.. కడప ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.రవీంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కళాశాల విద్యాశాఖ కమీషనర్ వారి ఉత్తర్వుల మేరకు 2024-25 విద్యా సంవత్సరం0 లో ఏప్రిల్ 30 వ తేదీ (30.04.2024) వరకు సర్వీసులో ఉన్న, అర్హులైన వై.యస్.ఆర్ కడపజిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేసిన ఒప్పంద అధ్యాపకులు 2025-26 విద్యా సంవత్సరానికి వారి రెన్యువల్స్ కొరకు ఈ నెల 19 వ తేదీ లోపు వారు పనిచేస్తున్న, సంబంధిత కళాశాలల్లోని ప్రిన్సిపాళ్ళకు దరఖాస్తు చేసుకోవలసిందిగా ఆయన తెలిపారు. దరఖాస్తుతో పాటు సంబంధిత సర్టిఫికెట్లు, %వాజా% ధ్రువీకరణ పత్రము జత చేయవలసిందిగా ఆయన ఆ ప్రకటనలో కోరారు.

# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలి

### కామనూరు శ్రీనివాసు లు రెడ్డి



**కమలాపురం మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా విద్యుత్ కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసరెడ్డి తెలిపారు గురువారం పట్టణంలోని సబ్ స్టేషన్ నందు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం). సమావేశం జరిగింది కమలాపురం సెక్షన్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం సి.రవీంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిందీ ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులురెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరంఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా కోటి రూపాయలు ఇన్సూరెన్స్ కార్మికులకు ఇవ్వాలని,2022 పి ఆర్ సి అరియర్స్ ను వెంటనే కార్మికులకు ఇవ్వాలనారు గత 20 ,25 సంవత్సరాలుగా పనిచేస్తున్న టువంటి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు అందర్నీ రెగ్యులర్ చేయాలని అలాగే 2022 పిఆర్సి అరియర్స్ ను రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చిన విధంగా కాంట్రాక్టు కార్మికులకు కూడా ఇవ్వాలని అలాగే కొత్త ఆపరేటర్లందరికి పాత ఆపరేటర్లతో సమానంగా జీతాలు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్లు అందరినీ స్కిల్ చేసి స్కిల్ వేతనం ఇవ్వాలనారు ప్రతి సబ్ స్టేషన్ లో నైట్ వాచ్ వినియోగించాలని అలాగే కార్మికులకు అనారోగ్యం పాలైన యాక్సిడెంట్ గురైన ఉచితంగా అన్లిమిటెడ్ హెల్త్ కార్డులను కార్మికులకు ఇవ్వాలనారు అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కానందున ఆగస్టు 7వ తేదీన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్ సిఐటియు ఆధ్వర్యంలో చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క కాంట్రాక్టు కార్మికుడు ఈ ఆందోళన పోరాటంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు ఈ సమావేశంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు సి రవి శివ మల్లికార్జున రె డ్డి దిలీప్ రాజారెడ్డి నరసింహారెడ్డి శ్రీధర్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి అంకితభావంతో సేవలందించిన ఘనత సతీష్ రెడ్డి ది

### కోవర్టు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** 1995 నుండి 2020 వరకు తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో సేవలందించిన ఘనత సతీష్ రెడ్డి గారికే దక్కుతుందని వాటికి విరుద్ధంగా కోవర్ట్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ గా రాంగోపాల్ రెడ్డి నిలుస్తారని వైకాపా నాయకుడు హేమాద్రి రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇటీవల వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి పై చేసిన విమర్శలపై ప్రతిస్పందిస్తూ సతీష్ రెడ్డి పూర్వికులు ఎప్పటినుండో ఉన్నత విద్యతో ఉన్నత స్థానంలో ఉంటూ ప్రజా క్షేత్రంలో గౌరవించబడ్డారని, చంద్రబాబు కుటుంబం రెండు ఎకరాల పొలం నుండి వేల కోట్ల రూపాయల ఆదాయం గురించి మేం మాట్లాడాల్సిన పనిలేదని, వేంపల్లి అభివృద్ధికి కట్టుబడినటువంటి సతీష్ రెడ్డి వేంపల్లిలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే చర్యల్లో భాగంగా అత్యుత్తమ ప్రమాణాలతో సేవలందిస్తున్న సంస్థను వేంపల్లికి తీసుకురావడం జరిగిందని అది సతీష్ రెడ్డి ఘనత అని, నియోజకవర్గ వ్యాప్తంగా గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తూ కోవర్టు రాజకీయాలను నడిపిస్తున్నది రాంగోపాల్ రెడ్డి మాత్రమే అని వాటికి ఉదాహరణలే జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆధ్వర్యంలో రాంగోపాల్ రెడ్డి పై తెదేపా పార్టీ కార్యకర్తలు జరిపినటువంటి దాడి అని, జగన్మోహన్ రెడ్డి మెప్పు పొందేందుకే విమర్శలు చేస్తున్నారన్న రాంగోపాల్ రెడ్డి సతీష్ రెడ్డి తన రాజకీయ జీవితంలో ప్రత్యర్థులకు సైతం మంచి అభిప్రాయం కలగని అటువంటి సతీష్ రెడ్డి పై రాంగోపాల్ రెడ్డి విమర్శలు ఎంత మేరకు కరెక్టో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలియజేశారు.

# దువ్వూరులో న్యాయ విజ్ఞాన సదస్సు..!




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండల పరిధిలోని కృష్ణం పల్లె గ్రామంలో గురువారం సాయంత్రం మైదుకూరు న్యాయ సేవ సమితి సూచనల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జి ఖాజా మొయినుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధాన్ సే సమాధాన్ జాతీయ మహిళా కమిషన్, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో బ్లాక్ స్థాయిలో మహిళలకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా, విధాన్ సే సమాధాన్ జాతీయ మహిళా కమిషన్, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో, మైదుకూరు మండల న్యాయ సేవా సమితి ఛైర్మన్ న్యాయమూర్తి సూచనల మేరకు ఈ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ లు అడ్వకేట్ శివరామకృష్ణ, జె. కె. చారిలు మాట్లాడుతూ గృహహింస, వరకట్న వేధింపులు, మహిళల పట్ల క్రూరత్వం, లైంగిక వేధింపులు, అపహరణ, యాసిడ్ దాడి, అత్యాచారం, గ్యాంగ్ రేప్, మహిళలకు సమాన పనికి సమాన వేతనం, సమాన వేతన చట్టం మరియు ఫ్యాక్టరీల చట్టం, అనైతిక ట్రాఫిక్ చట్టం 1956, మహిళల ఫిర్యాదులను పరిష్కరించడంలో ఎన్సీడబ్ల్యు పాత్ర, విధులు, మహిళల మనోవేదనలను పరిష్కరించడంలో నల్సా యొక్క పాత్ర మరియు విధులు, మానవ అక్రమ రవాణా, వన్ స్టాప్ సెంటర్ (సఖి), లక్ష్యాలు అప్లికేషన్, ఎమర్జెన్సీ రెస్పాన్స్ రెస్క్యూ సర్వీసెస్, వైద్య సహాయం, పోలీస్ సహాయం, మానసిక సామాజిక మద్దతు లేక కౌన్సిలింగ్, న్యాయ సహాయం లేక కౌన్సిలింగ్, షెల్టర్, స్వధార్ గ్రే (కష్ట పరిస్థితుల్లో ఉన్న మహిళ కోసం పథకం లబ్ధిదారులు ఆర్థిక అక్షరాస్యత నైపుణ్య అభివృద్ధి పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సంజీవరెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ,ఎస్ఐ వినోద్ కుమార్,ఏపీఎం జ్వాల, ప్యానల్ లాయర్స్ శివరామకృష్ణ, ఎన్ శ్రీనివాసులు, లాయర్లు అబ్దుల్ కలామ్, ఇమామ్ భాషా,కరిముల్లా, మాజీ ప్రెసిడెంట్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.